Email:prajamantalu@gmail.com www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 168

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం 10, ఫిబ్రవరి-2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఎంపీలు ప్రధాని మోడీతో కలిసి లంచ్



3లో..

# ప్రజాస్వామ్యంలో రాచరికానికి తావులేదు

- కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న కెసిఆర్
- ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు
- కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం
- జగన్‌తో లాలూచీ రాజకీయాలు
- రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన
- మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు
- వాహనాల రిజిస్ట్రేషన్ పేరు టిజిగా మార్పు
- తెలంగాణ తల్లి విగ్రహంలోనూ మార్పులు
- గ్రూప్ పరీక్షలు నిర్వహించి తీరుతాం
- అసెంబ్లీ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి9 : కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న ఘనత కెసిఆర్‌దని, ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం రాశారని, ఇప్పుడేమో డ్రామాలు ఆడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జగన్‌తో లాలూచీ రాజకీయాలు నడిపిందెవరని ప్రశ్నించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన చేసింది నిజం కాదా అని అన్నారు. మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు వారు కాదా అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షింగా కృష్ణాజలాపై చేసిన అన్యాయాలు మొదలు అందెశ్రీ, గూడ అంజయ్య, గద్దర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, అమరవీరులకు జరిగిన అవమానాలపై సిఎం రేవంత్ రెడ్డి బిఆర్‌ఎస్‌ను ఏకి పారేశారు. ప్రజాస్వామ్యంలో రాచరికం ఉండకూడదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు. కృష్ణా నదీ జలాలు, ఆ నదిపై ఉన్న ప్రాజెక్టులు క్రిష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కేఆర్‌ఎంబీ)కి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందన్న వాదనను రేవంత్ రెడ్డి ఖండించారు. 2014 నుంచి 23 వరకూ కేఆర్‌ఎంబీ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ వెళ్లారని.. తాము ఇంత వరకూ ఏ సమావేశాలకు వెళ్లలేదని అన్నారు. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి తీసుకుంటున్న మోదీకి వ్యతిరేకంగా ఢిల్లీకి వెళ్లి ఆమరణ నిరాహార దీక్ష చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. అలా కాకుండా నల్లగొండలో ధర్నా చేస్తామనడం దారుణమని అన్నారు. అలాగే తాము చేస్తున్న పోరాటాలకు కలసి రావాలన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో చేసిందంతా చేసి ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు దావత్ ఇచ్చి డైనింగ్ టేబుల్ మీద పునాదిరాయి వేశారని అన్నారు. రోజా ఇంట్లో విందు చేసి రాయలసీమ అభివృద్ధికి పాటుపడతానని సిఎం కెసిఆర్ అనలేదా అని అన్నారు. ఈ హామీతోనే ఎపి సిఎం జగన్ కృష్ణా ప్రాజెక్టుకు పొక్క పెట్టారని అన్నారు. దీంతో ఇప్పుడు తెలంగాణ ప్రయోజనాలను కెసిఆర్ పూర్తిగా మిగతా 3లో..

## తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలకు గుర్తింపు

- పివికి భారతరత్న రావడం గర్వకారణం
- స్వాగతించిన సిఎం రేవంత్, డిప్యూటి భట్టి



హైదరాబాద్,ఫిబ్రవరి9 : తెలుగుజాతి కీర్తి ప్రతిష్ఠలను ఆకాశమంత ఎత్తున ఎగరేసిన మన తెలంగాణబిడ్డ, మాజీప్రధాని ఆర్థిక మేధావి, బహుభాషా కోవిదుదు పీవీ నర్సింహారావు కు భారతరత్న దక్కడం గర్వించదగిన విషయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ బిడ్డలుగా మనందరి గుండెల్లో ఆనందం ఉప్పొంగే క్షణమిది అని అన్నారు. పీవీతో పాటు మాజీ ప్రధాని చరణ్ సింగ్, ఎల్ కేఅద్వానీ, కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించడం సంతోషకరమన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు కేంద్రం భారతరత్న ప్రకటించడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పీవీకి భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలు తెచ్చి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. పీవీ నరసింహారావు కుటుంబానికి తెలంగాణ ప్రజల తరపున రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 3లో..

## శివబాలకృష్ణ అక్రమాల్లో సంచలన విషయాలు

- ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ హస్తం
- నార్సింగ్ భూమికి సంబంధించి పదకోట్ల లంచం వసూలు



హైదరాబాద్,ఫిబ్రవరి9 : అక్రమాస్తుల కేసులో అరెస్టయిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ కన్ఫెషన్ రిపోర్ట్‌లో సం చలన అంశాలు బయటపడ్డాయి. కన్ఫెషన్ రిపోర్ట్‌లో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ పేరును శివ బాలకృష్ణ ప్రస్తావించారు. కన్ఫెషన్ రిపోర్ట్‌లో బయటపడ్డ వివరాల ప్రకారం.. శివ బాలకృష్ణ ద్వారా తమకు కావాల్సిన బిల్డింగ్‌లకు అరవింద్ కుమార్ అనుమతులు జారీ చేయించు కున్నారు. నార్సింగిలోని ఒక కంపెనీకి చెందిన వివాదాస్పద భూమికి సంబంధించి శివ బాలకృష్ణ క్లియరెన్స్ ఇచ్చారు. అరవింద్ కుమార్ ఆదేశాలతోనే 12 ఎకరాల భూమికి ఆయన క్లియరెన్స్ ఇచ్చారు. నార్సింగ్‌లోని ఎస్ఎస్వీ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వడానికి ఐఏఎస్ అరవింద్ కుమార్ రూ.10 కోట్లు డిమాండ్ చేశారు. అరవింద్ కుమార్ డిమాండ్ చేసిన రూ.10 కోట్లలో షేక్ సైదా కోటి రూపాయలు చెల్లించారు. గత డిసెంబర్‌లో బాలకృష్ణ ద్వారా అరవింద్ కుమార్‌కు ఆ కోటి రూపాయలు చేరాయి. జూబ్లీహిల్స్‌లోని అరవింద్ కుమార్ నివాసానికి వెళ్లి మరి బాలకృష్ణ కోటి రూపాయలు ఇచ్చారు. అలాగే మహేశ్వరంలోని మరో బిల్డింగ్ అనుమతి కోసం కూడా అరవింద్ కుమార్ కోటి రూపాయలు డిమాండ్ చేశారు. మహేశ్వరం మండలంలోని మిగతా 3లో..

## కెఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింత

- బిఆర్ఎస్ ఆరోపణలు తిప్పికొట్టిన సిఎం
- హరీష్ వ్యాఖ్యలను తప్పుపట్టిన ఉత్తమ్
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం
- నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పించనున్న భట్టి



హైదరాబాద్,ఫిబ్రవరి9 : శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నున్నారు. ఈ మేరకు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటిం చారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానా నికి శాసనసభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. శనివారం మధ్యా హ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమవుతుందని తెలిపారు. సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్జడెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. మండలిలో శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెడతారు. అంతకు ముందు శుక్రవారం సభలో కృష్ణాజలాలపై వాడీవేడీ చర్చ జరిగింది. కెఆర్‌ఎంబికి ప్రాజెక్టుల అప్పగింతపై విపక్ష బిఆర్‌ఎస్ చేసిన విమర్శలను సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రాజెక్టులను అప్పగించలేదని స్పష్టం చేశారు. హరీష్ రావు పాపాల భైరవుడని సిఎం ఈ సందర్భంగా ఘాటు విమర్శలు చేశారు. ఏ రంగం తీసుకున్న హరీష్‌రావు పాత్ర ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకుల పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ సహకారంతోనే ఏపీ సీఎం జగన్ తుపాకులతో వచ్చి నాగార్జున సాగర్‌ను ఆక్రమించుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ సహకారంతో నాగర్జున సాగర్ పైకి ఏకే 47 గన్స్ తో వచ్చారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి శ్రీశైలం నుంచి రోజుకు 12 టీఎంసీ నీళ్లు తోడుకపోవాలని చూస్తుంటే మిగతా 3లో..

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

- ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతూ.. మహిళల పట్ల అవమానం
- బిఆర్ఎస్ తీరుపై అసెంబ్లీలో మండిపడ్డ మంత్రులు
- బెంజ్ కార్లలో తిరుగుతూ.. ఆటోలో వచ్చి డ్రామాలు
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ తీరుపై పొన్నం, సీతక్కల ఆగ్రహం



2లో..

## ఓటుకు నోటు కేసును భోపాల్‌కు బదలాయించాలి

- సుప్రీంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి పిటిషన్
- రేంవత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చిన సుప్రీం



2లో..

## త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్

- వయోపరిమితి 46 ఏళ్లకు పెంచుతాం
- 15వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- అసంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన




హైదరాబాద్,ఫిబ్రవరి9 : ఒకటో తేదీనే ఉద్యో గులు జీతాలు ఇచ్చేందుకు ప్రయత్ని స్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో తమ పథకాలు అమలు చేసి 60 రోజులు పూర్తైందని పేర్కొన్నారు. రైతు బంధు ఇవ్వడంలేదని రైతు లను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. మిగతా 3లో..

## ప్రజానాడి



## వ్యంగ్యం ఎక్కువ.. వ్యవహారం తక్కువ

- అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తాం
- అసెంబ్లీలో మంత్రి హరీష్



హైదరాబాద్,ఫిబ్రవరి9 : రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇక ప్రతిపక్షంపై ఇష్టమొచ్చిన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వ్యంగ్యం ఎక్కువైంది.. వ్యవహారం తక్కువైందంటూ రేవంత్‌కు హరీశ్‌రావు చురకలంటించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. చాలా చిన్న వయసులో సీఎం కావడం తన అదృష్టమని రేవంత్ అన్నారు. కాబట్టి వ్యంగ్యం తగ్గించుకోని, వ్యవహారం మీద దృష్టి సారించాలని సీఎంకు సూచిస్తు న్నాను. మీ మాటల్లో వ్యంగ్యం ఎక్కువైంది. వ్యవహారం తక్కువైంది. చక్కగా మాట్లాడితే తప్పకుండా సహకరిస్తాం మిగతా 3లో..

## పివి, చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు భారతరత్న




- ఇప్పటికే కర్పూరీ ఠాకూర్, అద్వానీలకు ప్రకటన
- ఈ యేడాది ఏకంగా ఐదుగురికి భారతరత్న
- పివి దార్శనికతను కొనియాడిన ప్రధాని మోడీ

వివరాలు 2లో..

## ధర్మసాగర్ ఎస్‌హెచ్‌ఓగా డి.విశ్వేశ్వర్ బాధ్యతలు



ధర్మసాగర్, ఫిబ్రవరి 09 (ప్రజమంటలు): ధర్మసాగర్ ఎస్ హెచ్‌ఓగా డివిశ్వేశ్వర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కాగా గతంలో ధర్మసాగర్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన శ్రీధర్ రావు బదిలీపై మహి ళా పోలీస్ స్టేషన్‌కి వెళ్ళగా పాలకుర్తిలో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న విశ్వేశ్వర్ ధర్మసాగర్‌కి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. కాగా ఆయన కు పలువురు శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం

## సేకరించిన చెత్తతో ఎరువుల తయారీ

**ఆదిలాబాద్,ఫిబ్రవరి9 :** గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువు తయారు చేసి విక్రయిస్తే పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని పంచాయితీ అధికారులు పేర్కొన్నారు. సేకరించిన చెత్త నుంచి ఎరువుల తయారీకి కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గ్రామాల్లో సేంద్రియ ఎరువుల తయారీ ఓ ఉద్యమంలా చేపట్టాలన్నారు. గ్రామాల్లో చెత్తను ఉపయోగించి తయారు చేయడంలో సర్పంచ్‌లు ముందుకు రావాలన్నారు. పంచాయతీ సిబ్బంది ప్రభుత్వ అధికారుల ఆదేశానుసారంగా సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరిస్తూ సేంద్రియ ఎరువు తయారు చేసి విక్రయిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. సేంద్రియ ఎరువును రైతులు వాడుకుంటే పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు.

# ఆన్‌లైన్ ద్వారా మేడారం దేవతలకు బంగారం

## లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క-సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క, సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం తన మనవడు రియాన్ష్ నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. అలాగే తన మనవరాలి నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు. మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. మేడారానికి వెళ్లలేని భక్తులు సమ్మక్క సారక్కలకు బంగారంగా భావించే బెల్లం సమర్పించే అవకాశంతో పాటు ప్రసాదం తెప్పించుకునే సదుపాయాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించింది. మీసేవ, పోస్టాఫీసులతో పాటు 'టీ-యాప్ ఫోలియో' యాప్ ద్వారా సేవలు పొందేలా ఏర్పాటు చేశారు.

# మండలి సభ్యులకు అవమానం

## మండలిలో సిఎం వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నిరసన

## సభను పదినిముషాలు వాయిదా వేసిన మండలి చైర్మన్

**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** శాసన మం డలి సభ్యులపై సీఎం రేవంత్ రెడ్డి చేసి న వ్యాఖ్యలకు ఆయన క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేస్తూ.. కౌన్సిల్ పోడియం దగ్గర నిరసన తెలిపారు. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మండలి సభ్యుల ను అవమాన పరిచారని, వెంటనే ఆయన క్షమాపణ లు చెప్పాలన్నారు. సభగౌరవ మర్యాద లను కాపాడాల్సిన సీఎం ఇలాంటివి మాట్లాడకూడదన్నారు. సభ్యులు పోడియంను చుట్టిముట్టి అందోళన చేయండంతో మండలి చైర్మన్ సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు. సీఎంపై వచ్చిన ఫిర్యాదును అసెంబ్లీ సెక్రటరీకి పంపినట్లు కౌన్సిల్ చైర్మన్ చెప్పారు. కాగా శాసనసభ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుపై శాసనమండలిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాయిదా తీర్మానం ఇచ్చారు. విగ్రహం ఏర్పాటు ఆవశ్యకతపై సభలో చర్చించాలని ఆమె కోరారు.కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నల్ల కండువా లను వేసుకొని శాసన మండలికి వచ్చారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ నేప థ్యంలో వారు పోలీ సులతో వాగ్వాదానికి దిగారు. నల్ల కండువాలు వేసుకొని రావద్దని పోలీసు లు సూచిం చారు. నిరసన తెలపడం తమ హక్కని, కావాలంటే సస్పెండ్ చేసుకోవాలంటూ ఎమ్మెల్సీలు భానుప్రసాద్, శోభన్ రెడ్డి, తాతా మధు, మహమూద్ అలీ తదితరులు సభలోకి వెళ్లిపోయారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన



**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** ఆటోవాలాలకు న్యాయం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్లకార్డులు పట్టుకుని అసెంబ్లీ వద్ద ధర్నా చేశారు. అనంతరం శాసనసభకు ఆటోలలో వచ్చా రు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో వాలాలకు న్యాయం చేయాలని, ఆత్మహత్య చేసుకున్న ఆటో వాలా కుటుంబాలకు రూ. 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, రాష్ట్ర బ్జడెట్‌లో ఆటోవా లాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దీంతో అసెంబ్లీ గేటు ముందే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆటోలు దిగి అసెంబ్లీ లోపలకు వెళ్లారు.

# బీఆర్ఎస్, బీజేపీ స్నేహం అందరికీ తెలుసు

## కెటిఆర్‌ను సిఎం చేయడానికి కెసిఆర్ యత్నాలు

## ఎమ్మెల్యేలు నిజాలు తెలుసుకుంటే మంచిది

## సభలో సిఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన



**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** బీఆర్ఎస్, బీజేపీ స్నేహంతో ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ సొంత పార్టీ నేతలకు కూడా ముఖ్యమైన విషయాలు చెప్పరని.. బీఆర్ఎస్ నేతలకు అనుమానం ఉంటే తన దగ్గరకు వచ్చి కలిస్తే అన్ని వివరిస్తానని మాట్లాడారు. కేసీఆర్ సీఎంగా ఉండగా కొంత మంది మంత్రులు అవిశ్వాసం ప్రకటించి.. కేటీఆర్‌ను సీఎం చేయాలని చూశారని విమర్శించారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక కేసీఆర్ మోదీ దగ్గరకు వెళ్లి కేటీఆర్‌ను సీఎం చేస్తానని చెప్పారని అన్నారు. అందుకు అనుమతి కూడా కోరారని చెప్పారు. ఈ విషయాన్ని మోదీనే స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మోదీ తీసుకువచ్చిన చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిన విషయాన్ని కూడా రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.కేటీఆర్‌ను సీఎం చేసేందుకే కేసీఆర్.. ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు వెళ్లారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ స్నేహంపై అసెంబ్లీలో శుక్రవారం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సొంత పార్టీ నేతలకు కూడా ముఖ్యమైన విషయాలు చెప్పరన్నారు. బీఆర్ఎస్ నేతలకు అనుమానం ఉంటే.. తన దగ్గరకు వచ్చి కలిస్తే అన్ని వివరిస్తానని తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉండగా కొంత మంది మంత్రులు అవిశ్వాసం ప్రకటించి.. కేటీఆర్‌ను సీఎం చేయాలని చూశారన్నారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక కేసీఆర్ మోదీ దగ్గరకు వెళ్లి కేటీఆర్‌ను సీఎం చేస్తానని, అందుకు అనుమతి ఇవ్వాలని ప్రధానిని కోరారని తెలిపారు. ఈ విషయాన్ని మోదీనే స్వయంగా వెల్లడించారని గుర్తు చేశారు. మోదీ తీసుకువచ్చిన చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ శాసనమండలి లో తీవ్ర గందరగోళం నెలకొంది. శాసనమండలి సభ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యా ఖ్యలు చేశారని.. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశా రు. సభామర్యాదలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి.. సభ్యుల గురి ంచి అగౌరవంగా మాట్లా డటం సరికాదన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు పోడి యంలోకి దూసుకెళ్లి ఆందోళన చేశారు. దీంతో సభను శాసనమండలి చైర్మన్ పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

# లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతల ఆసక్తి

- ఖమ్మంపై కన్నేసిన రేణుకాచౌదరి
- స్థానిక కార్యక్రమాల్లో బిజీగా నేతలు





**ఖమ్మం,ఫిబ్రవరి9 :** లోక్‌సభ ఎన్నికలకు మరో రెండు నెలల సమయం ఉంది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు రానున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో సీట్లు ఆశిస్తున్న నేతలు మెల్లగా తమ స్థానాలను పదిలపర్చుకునే ఎత్తుల్లో ఉన్నారు. ప్రధానంగా ఖమ్మం సీటు కోసం పలువురు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరి మరోమారు పోటీకి ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మంలో పాగా వేయాలని బిఆర్ఎస్ కూడా ఉత్సాహంగా ఉంది. ఇక్కడ పోటీకి కమలం పార్టీ కూడా రంగం సిద్దం చేసుకుంటోంది. ఈ క్రమంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుముఖ పోటీకి అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎంపి నామా నాగేశ్వర రావు, బిజెపి నుంచి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది ఈ క్రమంలో గతంలో ఎప్పుడు లేనంతగా ఖమ్మంలో రాజకీయ వేడి పుడుతోంది. అలాగే కమ్యూనిస్టులు కూడా మళ్లీ రంగంలోకి రావడంతో పొత్తులో భగంగా వారు కూడా సీటును డిమాండ్ చేసే పరిస్థితి ఉంది. అసెంబ్లీ ఫలితాలను విశ్లేషించుకుంటే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లోక్‌సభ స్థానాలు దక్కుతాయన్న ఆశలు పెరిగాయి. అయితే ఓడిన ప్రముఖులే పోటీలో ముందుంటున్నారు. దీంతో ఇంతకాలం పోటీ చేయాలని భావిస్తున్న తదుపరి లీడర్లు ఇప్పుడు వీరి నిర్ణయంపై మండిపడుతున్నారు. గత ఫలితాలతో కాంగ్రెస్ బలంఅ ఉందని తేలింది. బిఆర్ఎస్ నుంచి పోటీ నామమాత్రం కావడంతో కాంగ్రెస్‌లో గెలుస్తామన్న ధీమాతో పావులు కదుపుతున్నారు. ఇకపోతే ఖమ్మం లోక్‌సభ స్థానానికి బాగా పోటీ ఉంది. ఇక్కడ రేణుకాచౌదరి మళ్లీ బరిలోకి దిగాలని చూస్తున్నారు. అధిష్టానం వద్ద ఆమెకున్న పలుకుబడి, సామాజికవర్గ సమీకరణాల నేపథ్యంలో ఆమె పోటీకి సై అంటున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఈసారి గట్టి పోటీ ఉంది. కాంగ్రెస్ అత్యధిక స్థానాలు దక్కించుకున్న పూర్వపు ఖమ్మం జిల్లా టికెట్‌పై కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, మరికొందరు నేతలు దృష్టి సారించారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి కూడా ఖమ్మంపై పట్టుదలగా ఉన్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సర్వేల ద్వారా బలమైన అభ్యర్థులను గుర్తించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కూడా ఆచితూచి వ్యవహరించబోతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతలు కొందరు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే రేణుకా చౌదరి ఇటీవల కొంత క్రియాశీలకంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. బలమైన అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాలని కాంగ్రెస్ కూడా పట్టుదలతో ఉంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే లక్ష్యంతో పార్టీ కూడా మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మొత్తంగా భట్టి విక్రమార్క సతీమణి కూడా బరిలోకి వచ్చారు.

# పివి,చరణ్‌సింగ్,స్వామినాథన్‌లకు భారతరత్న

- పివి,చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు భారతరత్న
- ఇప్పటికే కర్పూరీ ఠాకూర్, అద్వానీలకు ప్రకటన
- ఈ యేడాది ఏకంగా ఐదుగురికి భారతరత్న
- పివి దార్శనికతను కొనియాడిన ప్రధాని మోడీ







**న్యూఢిల్లీ,ఫిబ్రవరి9 :** దేశాన్ని ఆర్థిక అస్థిరత నుంచి సుస్థిరతకు మళ్లించి..ప్రపంచం ముందు గర్వంగా తలెత్తుకుని నిలిచేలా చేసిన భారత మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించింది. మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు సైతం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇటీవలే.. ఎల్ కే అద్వాణీ, కర్పూరీ ఠాకూర్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రికార్డు స్థాయిలో ఈ ఏడాది మొత్తం ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించినట్టయ్యింది. సాధారణంగా ఏడాదికి 3 భారతరత్న అవార్డులు ఇస్తారు. కానీ ఈ ఏడాది ప్రభుత్వం ఐదుగురికి ప్రకటించడం విశేషం. ఈరంతా ఉద్దండులే కావడం విశేషం. చౌదరి చరణ్ సింగ్ జూలై 28, 1979 నుంచి జనవరి 14, 1980 మధ్యకాలంలో, పీవీ నరసింహారావు జూన్ 21, 1991 నుంచి మే 16, 1996 వరకు దేశ ప్రధానమంత్రులుగా సేవలు అందించారు. ఇక హరితవిప్లవ పితామహుడైన ఎంఎస్ స్వామినాథన్ దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'ఎక్స్ ( ట్విటర్)' వేదికగా వెల్లడించారు. దేశానికి వీరు అందించిన సేవలను కొనియాడారు. తాజా ప్రకటనతో ఈ ఏడాది మొత్తం ఐదుగురిని ఈ పురస్కారం వరించింది. అంతకుముందు భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వాణీ, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్‌కు 'భారతరత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు ఈ దేశానికి అందించిన సేవలు అపారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో ఆయన నాయకత్వం బలమైన పునాది వేసింది. పీవీ హయాంలో ప్రపంచ మార్కెట్‌ను భారత్ ఆకర్షించింది. ఆయన పాలనలో ఆర్థిక వృద్ధికి కొత్త శకం మొదలైంది. విదేశాంగ విధానం, విద్యారంగంలో ఆయన అందించిన సహకారం.. దేశాన్ని సాంస్కృతికంగా, మేధోపరంగా సుసంపన్నం చేసిందని ప్రధాని మోదీ కొనియాడారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్, శాస్త్రవేత్త స్వామినాథన్ కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. భారతదేశ ఐదో ప్రధానిగా పనిచేసిన దివంగత చౌదరి చరణ్ సింగ్ రైతుల సంక్షేమం కోసం చేసిన అచంచలమైన అంకితభావానికి మరణానంతరం భారతరత్నతో సత్కరించుకున్నామన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత హోం మంత్రిగా పని చేసిన చరణ్ సింగ్ రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా చేసిన ప్రతిఘటన, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత దేశానికి స్ఫూర్తినిచ్చేవిగా నిలిచాయి. దేశానికి ఆయన చేసిన సాటిలేని సేవలను గౌరవించడం ప్రభుత్వానికి దక్కిన అదృష్టం అని ప్రధాని మోదీ కొనియాడారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్నతో సత్కరించడం ఆనందంగా ఉంది. ప్రముఖ పండితుడు, రాజకీయవేత్త అయిన నరసింహారావు వివిధ హోదాలలో విస్తృత సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంటు, అసెంబ్లీ సభ్యునిగా ఎన్నో ఏళ్లుగా ఆయన విశేష కృషి చేశారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో, దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేయడంలో దూరదృష్టి గల నాయకత్వం కీలక పాత్ర పోషించింది. నరసింహారావు ప్రధానిగా పనిచేసిన కాలం ఆర్థికాభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇస్తున్నట్లు ప్రకటించారు. దేశానికి చేసిన విశేష కృషికి గానూ భారతరత్న ఇవ్వడం సంతోషకరమైన విషయమని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సంక్షేమానికి వ్యవసాయం, రైతులు మూలస్తంభాలు. దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు వ్యవసాయంలో తీసుకువచ్చిన మార్పులు పెనుమార్పులు తీసుకువచ్చాయి. భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించే దిశగా చాలా ప్రయత్నాలు చేశారు. ఒక ఆవిష్కర్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించారు. ఆయన ముందుచూపు వ్యవసాయ రూపరేఖలు మార్చడమే కాకుండా ఆహార భద్రతకు హామీ ఇచ్చిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# ఓటుకు నోటు కేసును భోపాల్‌కు బదలాయించాలి

- సుప్రీంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి పిటిషన్
- రేంవత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చిన సుప్రీం

**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్ నుంచి కేసు విచారణ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు మార్చాలని ట్రాన్స్ఫర్ పిటిషన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది. కేసు విచారణను భోపాల్‌కు బదిలీ చేయాలన్న వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి, ఇతర ప్రతివాదులకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. సీఎం, హోం మంత్రిగా ఒకరే బాధ్యతలు నిర్వహిస్తున్నారని వెంటనే ట్రయల్ కూడా మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు ట్రయల్ మొదలైతే విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పిటిషనర్ జగదీష్ రెడ్డి తరపు న్యాయవాది మోహిత్ రావు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఒకవేళ ట్రయల్‌పై అలాంటి ప్రభావం ఉందనుకుంటే తాము ఎలా చూస్తూ ఉంటామని జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో ట్రయల్‌ని నిలుపుదల చేస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా పిటీషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిపై 88 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 100 రోజుల్లో గత ప్రభుత్వం చెప్పినట్లు విన్న పోలీసు అధికారులందరిని నగ్నంగా పరేడ్ చేస్తా అని గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలను కూడా ధర్మాసనంకు పిటిషనర్ అందజేశారు. పిటిషనర్ వాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యక్తిగతంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు నాలుగు వారాల్లో స్పందించాలని అందులో పేర్కొంది.

# పివికి భారతరత్న తెలంగాణకు గర్వకారణం

- ప్రధాని మోడీకి కృతజ్ఞత తెలిపిన కెసిఆర్
- భారతరత్న రావడంతో ప్రముఖుల ప్రశంసలు





**హైదరాబాద్,ఫిబ్రవరి9 :** తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కింది. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించింది. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారాన్ని శుక్రవారం ప్రకటించింది. దీంతో పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పీవీకి భారత రత్న ప్రకటించడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ చేసిన డిమాండ్‌ను గౌరవించి పురస్కారం ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు.భారత మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహ రావుకు భారతరత్న ప్రకటించడం పట్ల కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి కేసీఆర్ ట్వీట్ చేశారు. మాజీ ప్రధాని పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఎక్స్ వేదికగా కేసీఆర్ మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పీవీ నరసింహ రావుకు భారతరత్న ఇవ్వాలనే ప్రధాని మోదీ నిర్ణయం తెలంగాణ ప్రజలకు ఎంతో షంతోషాన్ని కలిగించిందని కేసీఆర్ పేర్కొన్నారు. యావత్ తెలంగాణ గర్వించదగ్గ విషయమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన (ఎక్స్) ఖాతాలో పేర్కొన్నారు. పీవీ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, బహుభాషా కోవిదుడని, తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి అని ఆయన కొనియాడారు. స్వరాష్ట్రంలో పీవీకి బీఆర్ఎస్ ప్రభుత్వం సముచిత గౌరవాన్నిచ్చిందని, ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించిందని, ఏడాదిపాటు పీవీ శత జయంతి ఉత్సవాలను నిర్వహించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని మొదటిసారి డిమాండ్ చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా పీవీని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు 'తెలంగాణ ముద్దు బిడ్డ' అని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బీఆర్ఎస్ డిమాండ్‌ను గౌరవించి పీవీకి భారతరత్న ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు 'భారతరత్న' పురస్కారం ప్రకటిండం సంతోకరమైన విషయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు తన అధికారిక (ఎక్స్) ఖాతాలో ఆయన పోస్టు పెట్టారు. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో గతంలో పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలు నిర్వహించామని, అప్పటి నుంచే తాము పీవీకి భారతరత్న పురస్కారం ప్రటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ గుర్తుచేశారు. అదేవిధంగా.. పీవీకి భారతరత్న ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ గత ఏడాది జూన్‌లో పెట్టిన ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు. మాజీ ప్రధాని తెలంగాణ బిడ్డ పీవీ నరసింహ రావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను ప్రకటించడంపై బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు హర్షం వ్యక్తం చేశారు. పీవీకి భారతరత్న ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పీవీకి భారతరత్న ఇవ్వండపట్ల దేశమంతా హర్షిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహ రావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను ప్రకటించడాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్వాగతించారు. ఇది తెలంగాణా ప్రజలకు దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కిందని మాజీ ఐఎఎస్ కెవి రమణాచారి హర్షం వ్యక్తం చేశారు. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఆలస్యంగా అయినా ఆయన సేవలను కేంద్రం గుర్తించిందని, అందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కా రాన్ని ప్రకటించడం గర్వంగా ఉందిన కేంద్రమాజీమంత్రి ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. పివిని భారతరత్న వరించడం తెలంగాణకు ముఖ్యంగా తెలుగు ప్రజలకు గర్వకారణమని అన్నారు.

# తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలకు గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

పీవీకి భారత రత్న దక్కడం పట్ల డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కుప్పకూలబోతున్న భారత్ ఆర్థిక వ్యవస్థను తన ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ ద్వారా ప్రపంచంలోనే ఆర్థికంగా బలమైన దేశంగా భారత్ ను రూపొందించడంలో స్వర్గీయ పీవీ నరసింహారావు తన చివరి శ్వాస వరకు శ్రమించారని కొనియాడారు. ఆయన చేసిన ఆర్థిక సంస్కరల పునాదుల ఫలితంగానే ఇవాళ భారత్ దేశం ప్రపంచంలోనే ఆర్థికంగా నాలుగవ బలమైన దేశంగా రూపుదిద్దుకుందన్నారు.గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుదు తెలంగాణ రాష్టానికి చెందిన పీవీకి భారత రత్న దక్కడం .. కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. మా పోరాటాన్ని సుదీర్ఘక కాలం తర్వాత గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు అని భట్టి అన్నారు.

# శివబాలకృష్ణ అక్రమాల్లో సంచలన విషయాలు

(మొదటిపేజీ తరువాయి)

మంకల్ వద్ద వర్టేక్స్ భూములకు సంబంధించిన వ్యవహారంలో యజమానులకు అరవింద్ కుమార్, బాలకృష్ణ ఫేవర్ చేశారు. ఫలితంగా వర్టేక్స్ హోమ్స్‌లో బహుమానంగా అరవింద్ కుమార్ పేరిట ఒక ఎ÷–లాట్‌ను రిజిస్ట్రర్ చేశారు. కాగా అక్రమాస్తుల కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. శివబాలకృష్ణ అక్రమార్జనతో ఇరు రాష్ట్రాల్లో 214 ఎకరాల వ్యవసాయ భూములు, 29 ఓపెన్ ప్లాట్లు, ఏడు ఎ÷–లాట్లు, ఓ ఖరీదైన విల్లాను సంపాదించినట్లు తెలిపాయి. వీటి విలువ రూ.500 కోట్లుగా ఉంటుందని నిగ్గుతేల్చాయి. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ.వెయ్యి కోట్లకు పైనే ఉంటుందని అంచనా. శివబాలకృష్ణ ఈ ఆస్తులను తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల పేరిట కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబి అధికారులు అరెస్ట్ చేయగా....కళ్లు చెదిరే రీతిలో ఆస్తులు భయపడ్డాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆయన ఆస్తుల విలువ రూ.13 కోట్లు కాగా...బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ సుమారు రూ.250 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. అతనిపై నమోదైన ఎఫ్ఐఆర్‌తో పాటు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాలు ఇవ్వాలని ఏసీబీని కోరారు. ఏసీబీ 8 రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించగా.. అతడి దందాలు మరిన్ని బహిర్గతమయ్యాయి. ఈ క్రమంలోనే ఈడీ రంగంలోకి దిగింది. ఈడీతోపాటు ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నారు. పెద్దమొత్తంలో నగదు చేతులుమారడంతో మనీలాండరింగ్ కోణంలో శివబాలకృష్ణను విచారించే అవకాశం ఉంది. అటు బినామీ ఆస్తులపై ఐటీ అధికారులు విచారణ చేపట్టారు. శివబాలకృష్ణ బంధువుల పేరిట 214 ఎకరరాల వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు. జనగామ జిల్లాలో 102, యాదాద్రి భువనగిరి జిల్లాలో 66, నాగర్‌కర్నూల్ జిల్లాలో 38, సిద్దిపేటలో 7 ఎకరాలు అధికారులు గుర్తించారు. శివబాలకృష్ణ తెలంగాణ(÷్గ÷జీనిణజీనిజీ) తోపాటు ఏపీలోనూ ఆస్తులు కొనుగోలు చేశారు. తెలంగాణలో 29, విశాఖ, విజయనగరంలో ఓపెన్ ఎ÷–లాట్లతో పాటు కోట్ల విలువైన విల్లాలు శివబాలకృష్ణ కొన్నారు. శివబాలకృష్ణతోపాటు ఆయనకు సహకరించిన ఇతర శాఖల్లోని అధికారుల పాత్రపైనా సమగ్ర దర్యాప్తు చేయనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ చంచల్‌గూడ జైలులోఉన్న శివబాలకృష్ణను మరింత లోతుగా విచారించేందుకు ఏసీబీ అధికారులు మరోసారి కస్టడీకి కోరే అవకాశం ఉంది. ఇంతలోనే ఈడీ రంగంలోకి దిగడంతో....శివబాలకృష్ణ చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకుంటున్నట్లు ఉంది.

# కెఆర్‌ఎంబికి ప్రాజెక్టుల అప్పగింత

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఇలా జరిగితే శ్రీశైలంలో బురద కూడా ఉండదని అన్నారు. నిండు కుండలా ఉన్న నీళ్లకు జగన్ మోహన్ రెడ్డి బొక్క పెట్టాలని చూస్తున్నారని చెప్పారు. ఏపీ మంత్రి రోజా పెట్టిన రాగి సంకటి తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొట్లాడి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును నల్లగొండ జిల్లాకు తెస్తే ఆ ప్రాజెక్టును గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. 2014 వరకు 30 కిలోమీటర్ల మేర తొవ్విన టన్నల్ ను పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒకటిన్నర కిలోమీటర్ తొవ్వారని అన్నారు. కల్వకుర్తి, కోయిల్ సాగర్ భీమాసాగర్ పూర్తి చేయలేదని చెప్పారు. కృష్ణా నీటిలో 811 టీఎంసీల్లో 512 టీఎంసీలను ఏపీ వాడుకోవచ్చిన అధికారికంగా అప్పటి సీఎం కేసీఆర్ సంతకం పెట్టారని చెప్పారు. తెలంగాణ హక్కుల పై మరణ శాసనం రాశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలపై మరణశాసనం రాసిందే బీఆర్ఎస్ పాలకులని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో 299 సరిపోతాయని సంతకం పెట్టిందే బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇదే విషయాన్ని నామా నాగేశ్వర రావు చెప్పారు..నిజంగా ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నా చేయాలన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిందే బీఆర్ఎస్ సర్కార్ అని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి బయటపడటంతో కెఆఆర్‌ఎంబికి అప్పగించా రంటూ తమ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తు న్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీ మంత్రి రోజా ఇంట్లో రాయలసీమను రతనాల సీమ చేస్తామని బీఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు.. ఇప్పుడు రాయల సీమ జిల్లాలకు నీళ్ళు ఎట్లా పోతున్నాయో వారే సమాధానం చెప్పాలన్నారు.

# త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల దేవాలయాల ఆదాయం పెరిగిందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల బాబోగులు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టిం చుకోలేదన్నారు. త్వరలో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. వయోపరిమితిని 46 ఏళ్లు పెంచుతున్న తెలిపారు. 15 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని అసంబ్లీలో ప్రకటించారు. తెలంగాణ తల్లి అంటే ధీశాలి.. పోరాట శక్తిగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లిని చూస్తే అమ్మ, అక్క, చెల్లి గుర్తుకు రావాలన్నారు.తెలంగాణ ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదన్నారు. తెలంగాణ తల్లి శ్రమజీవికి ప్రతీకగా ఉండాలని స్పష్టంచేశారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాజరిక ఆనవాళ్లు ఉన్నాయని.. ప్రజాస్వామ్య పాల నలో రాజరికం ఉండకూడదని భావిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం.. తెలంగాణ ఉద్యమ సమయంలో అందరూ టీజీ అని రాసుకునేవాళ్లమని గుర్తుచేశారు. కేంద్రం కూడా నోటిఫికేషన్ లో టీజీ అని పేర్కొందన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం వాళ్ల పార్టీ పేరు స్ఫురించేలా టీఎస్ అని పెట్టిందని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా తాము టీజీగా మార్చామన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్రీ య గీతంగా ప్రకటిం చామ న్నారు. ఆనాటి పాలకులు కుట్ర పూరితంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని నిషేధించినంత పనిచేశారన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించాలని బీఆర్ఎస్ ప్రజలు మరో అవకాశం ఇచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుని కుర్చీ ఖాళీగా ఉండటం మంచిదికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీస్తే బాగుండని బీఆర్ఎస్ కోరుకుంటోందని మండిపడ్డారు. విపక్ష సభ్యులు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కానీ ఆవిధంగా జరగడంలేదన్నారు.

# వ్యంగ్యం ఎక్కువ..వ్యవహారం తక్కువ

అని హరీశ్‌రావు చెప్పారు.ఈ రోజు గొప్పదినం. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వడం మనందరికీ గర్వకారణం. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిస్తే.. ఈ రోజు కేంద్రం వారికి భారతరత్న ఇచ్చినందుకు ఈ సభలో ఏగక్రీవ తీర్మానం చేసి కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పాలి. మన పీవీ గౌరవాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పీవీని పట్టించుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీ ఘాట్‌ను ఏర్పాటు చేసింది. అసెంబ్లీలో పీవీ చిత్రపటం ఏర్పాటు చేశాం. పీవీ కుమార్తె సురభి వాణిదేవీకి ఎమ్మెల్సీ ఇచ్చాం. పీవీ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాం. భారతరత్న ఇవ్వాలని నినందించం.. అది నిజం కావడం మనందరికీ గర్వకారణం. ఈ నేపథ్యంలో కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.శాసనసభలో పదేపదే బీఆర్ఎస్ నాయకత్వాన్ని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపెటె ముచ్చట తీసుకువస్తారు. అది సరికాదని హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ఏదన్నా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు. నాడు అమరవీరులకు కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించలేదు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించలేదు. కాంగ్రెసోళ్లు అమరవీరుల పాడే మోసినోళ్లు కాదు. తుపాకులతో ఉద్యమకారులను బెదిరించిన మీకు తెలంగాణ పోరాటం, అమరవీరులకు గురించి తెలుస్తదని అనుకోను. ఇక అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాగా ఈ అగ్గిపెటటె ముచ్చట మాట్లాడటం బంద్ చేయండి. తమను కించపరిచి, రాజకీయంగా విమర్శిస్తాం అనుకుంటే.. అది మీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని హరీశ్‌రావు అన్నారు. ఎస్–ఎల్‌బీసీ విషయంలో సభను తప్పుదోవ పట్టించారు సీఎం రేవంత్ రెడ్డి. పదేండ్లలో కిలోమీటర్ తవ్వారు అని మొన్న ప్రెస్‌మీట్‌లో రేవంత్ చెప్పారు. ఈ పదేండ్లలో కిలోమీటరున్నర తవ్వారు అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కిలోమీటర్లు తవ్వినట్లు హరీశ్‌రావు గుర్తు చేశారు. దీన్ని సీఎం కరెక్షన్ చేసుకోవాలి. ఇంకోసారి మాట్లాడేప్పుడు అవగాహనతో మాట్లాడాలని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. నాగార్జున సాగర్ విషయంలో కూడా సీఎం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. శ్రీశైలం ఏపీ ప్రభుత్వం కంట్రోల్‌లో, నాగార్జున సాగర్‌ను తెలంగాణ ప్రభుత్వం కంట్రోల్‌లో ఇచ్చారు.

# కెసిఆర్ కుటుంబంలో లాగే మూడు పదవులు

- పార్టీ అనుమతిస్తే కొడుకు భద్రారెడ్డిని దింపుతా
- మల్కాజిగిరి నుంచి పోటీకి దింపే ఆలోచన
- రాజకీయాలు వదిలితే గోవా వెళ్లి ఎంజాయ్ చేస్తా
- మాజీమంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్,ఫిబ్రవరి9 : కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్టు మా కుటుంబం నుంచి కూడా మూడు పదవులు ఉండాలని అనుకున్నట్లు మాజీమంత్రి మల్లారెడ్డి అన్నారు. పార్టీ అధినేత ఆదేశిస్తే.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు మా కుమారుడు భద్రారెడ్డి సిద్ధంగా ఉన్నాడని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎంపీ టికెట్ కోసం సీఎం రేవంత్‌రెడ్డిని జగ్గారెడ్డి పొగుడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయన ఫోకస్ కావడం కోసం నా పేరు ప్రస్తావిస్తున్నారు. మల్లారెడ్డి పేరు చెప్పకపోతే జగ్గారెడ్డిని ఎవరూ పట్టించుకోరు. గతంలో రేవంత్‌రెడ్డిపై ఆయన చేసిన విమర్శలు అందరికీ గుర్తున్నాయి. గోవాలో నాకు హోటల్ ఉంది. రాజకీయాల నుంచి తప్పుకొంటే అక్కడికే వెళ్లి ఎంజాయ్ చేస్తా. మనిషి జీవితం ఒకేసారి వస్తుంది.. ఎంజాయ్ చేయాలి‘అని పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాలతో పాటూ సోషల్ మీడియాలోనూ సెంటరాఫ్ అట్రాక్షన్‌గా ఉండే మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తాజాగా ఇలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చిట్ చాట్‌లో భాగంగా ఆయన మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్లు.. మా కుటుంబం నుంచి మూడు పదవులు ఉండాలని అనుకున్నామని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ కుమారుడు భద్రారెడ్డిని మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ ఆదేశిస్తే పోటీ చెయ్యడానికి తమ కొడకు సిద్ధమని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి ఎంపీ టికెట్ కోసం రేవంత్ రెడ్డిని పొగుడుతున్నారని చెప్పారు. జగ్గారెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగ్గారెడ్డి ఫోకస్ కావడం కోసమే తన పేరును వాడుకుంటున్నాడని, తన పేరు ఎత్తకపోతే ఆయన్ను ఎవరూ పట్టించుకోరని తెలిపారు. గతంలో రేవంత్ రెడ్డిని తిట్టిన మాటలు అందరికీ గుర్తే ఉన్నాయని గుర్తు చేశారు. చేవెళ్ల కాంగ్రెస్ టికెట్ కోసం రంజిత్ రెడ్డి కర్చీఫ్ వేసుకున్నారని, అది తెలిసి పట్నం మహేందర్ రెడ్డి అలెర్ట్ అయ్యారని చెప్పారు. చేవెళ్ల కాంగ్రెస్ టికెట్ కోసమే.. పట్నం మహేందర్ రెడ్డి రేవంత్ రెడ్డిని కలిశారనన్నారు. తనకు గోవాలో హోటల్ ఉందని, రాజకీయాలు నుంచి తప్పుకొంటే గోవా వెళ్లి ఎంజాయ్ చేస్తానని చెప్పారు. మనిషి జీవితం ఒకేసారి వస్తుందని, ఎంజాయ్ చేయాలంటూ మల్లారెడ్డి పేర్కొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

- ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతూ.. మహిళల పట్ల అవమానం
- బిఆర్ఎస్ తీరుపై అసెంబ్లీలో మండిపడ్డ మంత్రులు
- బెంజ్ కార్లలో తిరుగుతూ.. ఆటోలో వచ్చి డ్రామాలు
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ తీరుపై పొన్నం, సీతక్కల ఆగ్రహం




హైదరాబాద్,ఫిబ్రవరి9 :బిఆర్ఎస్ నాయకులను అసెంబ్లీలో మంత్రు లు ఏకి పారేశారు. ఆర్టీసీపై వారు చేసిన నిర్వాకాన్ని ఎండగట్టారు. తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర చర్చ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ ఇవ్వటం వల్ల.. ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రస్తావించారు.. ఈ వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు తీవ్రంగా స్పందించారు. ఇంకా అధికారంలో ఉన్నామన్న భావనలో చేస్తున్న వ్యాఖ్యలపై మండి పడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని.. తాము ఏం చెబితే అది వినాలనే భ్రమలో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగంపై దన్యవాద తీర్మానంలో భాగంగా బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత ఇప్పటి వరకు 15 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. 535 కోట్ల విలువ గల బస్ ఫెయిర్స్‌ని ప్రభుత్వం చెల్లించింద న్నారు. ఆటో డ్రైవర్లకు నెలకి 15000 ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారని.. మరి మీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని పొన్నం ప్రశ్నించారు. సభని తప్పుదోవ పట్టించే విధంగా 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారని.. అసలు అటో డ్రైవర్లను ఆత్మహత్య చేసుకునేలా మీరే ప్రేరేపిస్తున్నారని పొన్నం దుయ్యబట్టారు. బస్సులు ప్రయాణికుల దగ్గరకు వెళ్లడం లేదని.. ప్రయాణికులే బస్సుల దగ్గరకు ఆటోల ద్వారా వస్తున్నారన్నారు. అక్క చెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే మీకు ఎందుకు ఈర్ష్య అని ప్రశ్నించారు. 'వాళ్ళకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించవద్దా? మీరు వ్యతిరే కిస్తున్నారా? గతంలో మీరు ఎపుడైనా ఆటోల్లో ప్రయాణం చేశారా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఆటో డ్రైవర్లను పట్టించుకోవడం లేదన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లలో ఆర్టీసీ కార్మికులను, సిబ్బందిని అగం చేశారని ధ్వజమెత్తారు.. ఆటో డ్రైవర్లను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఆటో కార్మికులు తెలంగాణ బిడ్డలని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ అన్యాయం చేయదన్నారు. ధైర్యం ఉంటే మహిళలకు ఫ్రీ జర్నీ వద్దా..లేదా అన్నది బీఆర్ఎస్ నేతలు చెప్పాలని మంత్రి పొన్నం సవాల్ విసిరారు.21మంది ఆత్మహత్య చేసుకున్నారని..బీఆర్ఎస్ నేతలు సభను తప్పుదోవపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బెంజ్ కార్ల తిరిగినోళ్లు..ఇవాళ ఆటోలో వస్తూ అవమానిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎప్పుడైనా ఆటోడ్రైవర్లను ఆదుకుందా అని ప్రశ్నించారు. పేద మహిళలు ప్రయాణించేది ఆర్టీసీ బస్సుల్లోనే అని.. అలాంటి పేద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం ప్రయాణం కల్పిస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకు ఏడుస్తున్నారని ప్రశ్నించారామె. మహిళలకు ఫ్రీ బస్సు ఉండాలా.. వద్దా అనే విష యంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు క్లారిటీ ఇవ్వాలని.. పేద మహిళలకు ఎందుకు ఫ్రీ బస్సు జర్నీ వద్దని ఎందుకు అంటున్నారో చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచి.. ప్రయాణికులపై భారం వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రైతు బంధు పేరుతో ధనవంతులకు డబ్బులు వేసిన చరిత్ర మీదని.. పేదమహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు. పేదలకు ఉచిత ప్రయాణం వద్దని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో డిమాండ్ చేయటం ఏంటని మంత్రి సీతక్క నిలదీశారు. ఇకపోతే ఎమ్మెల్సీ కవిత,మాజీ మంత్రి జగదీష్ రెడ్డి యాదాద్రిని అడ్డాగా మార్చుకుని..దోచుకున్నారని ధ్వజమెత్తారు ప్రభుత్వ విప్ బీర్ల ఐర్లయ్య. అభివృద్ధి పేరుతో 50 శాతం నిధులు మల్లించుకున్నారని ఆరోపించారు. యాదాద్రి అభివృద్ధి పేరుతో 500 మందిని రోడ్డున పడేశారు.. అందులో 15 కుటుంబాలు చనిపోయాయని చెప్పారు. వేల కోట్లతో యాదాద్రిని నిర్మించి.. కనీస సౌలతులు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్ల గురించి బీఆర్ఎస్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలంటున్న బీఆర్ఎస్ నేతలు వాళ్ల హయాంలో యాదాద్రిపైకి ఆటోలను అనుమతివ్వ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతిచ్చామని చెప్పారు. కనీస వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.

# ప్రజాస్వామ్యంలో రాచరికానికి తావులేదు

పణంగా పెట్టారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమ సమయంలో వాహనాలు, బోర్డులపై అందరూ టీజీ అని రాసుకున్నారు. కొందరు యువకులు తమ గుండెలపై టీజీ అని పచ్చబొట్టు వేయించు కున్నారు. కేంద్రం తమ నోటిఫికేషన్‌లో టీజీ అని పేర్కొంది. అందరి ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం తమ పార్టీ పేరు గుర్తొచ్చేలా టీఎస్ అని పెట్టింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మేం రాష్ట్ర అక్షరాలను టీజీగా మార్చాలని నిర్ణయించామని అన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరిక ఆనవాళ్లు ఉన్నాయి. తెలంగాణ తల్లి అంటే.. మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. మన ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి అంటే గడీలో ఉండే మహిళ కాదు.. శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి. అందెశ్రీ అనే కవి తెలంగాణకు గొప్ప గీతాన్ని అందించారు. జయజయహే గీతం తెలంగాణ ఉద్యమంలో అందరికీ స్ఫూర్తినిచ్చింది. రాష్ట్రం వచ్చాక జయజయహే రాష్ట్ర గీతం అవుతుందని అందరూ ఆశించారు. కానీ, ఆ పాటను నిషేధించినంత పని చేశారు. అందుకే అందెశ్రీ గీతాన్ని రాష్ట్రగీతంగా చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాగుండని విపక్షం కోరుకుంటోంది. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదు. ప్రధాన విపక్షనేత సీటు ఖాళీగా ఉండటం సభకు శోభనీయం కాదు. ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. పరిస్థితిని చక్కదిద్దుతూ ఈ ప్రభుత్వం ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చింది. మంచి పనులను అభినందించే సద్బుద్ధి విపక్ష నేతలకు లేదని సీఎం విమర్శించారు. కొట్లాడి తెచ్చుకన్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు సూచనలు ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం అన్నారు. సభకు రాకపోవడం అసెంబ్లీ మర్యాదను అవమానించినట్లే అన్నారు. ప్రతి పక్ష నేతలు ఇప్పటికైనా సరైన పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రాచరిక పోకడలు పోవాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే రాష్ట్ర అధికారిక చిహ్నం మారుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని తీసుకొచ్చింది. మా సర్కార్ సంక్షేమ పథకాలు అమలు చేసి సరిగ్గా రెండు నెలలు.. ప్రతిపక్ష నేతలు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అంటే కేవలం భౌగోళిక ప్రాంతమే కాదు.. ఒక ఎమోషన్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఎంతో అమరుల త్యాగాలతో తెలంగాణ వచ్చిందన్నారు. పోరాటంలో అడుగడుగునా ఉద్వేగపూరితమైన సంఘటనలే కనిపిస్తాయన్నారు. అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు సొంత రాష్ట్రం తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 60 యేళ్ల సుదీర్ఘ పోరాటంలో కన్న కలలు నిజం చేసుకోవాలన్న ఆశతో తమ జీవితంలో వెలుగు వస్తుంది ప్రజలు ఆకాంక్షించారన్నారు.

# ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

## మళ్లీ బీజేపీతో ఆర్ఎల్డీ దోస్తీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి9 : ప్రతిపక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీని అధికారం నుంచి దించేందుకు కాంగ్రెస్, ఆప్, టీఎంసీ, ఆర్జేడీ పలు పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడింది. అయితే, ప్రస్తుతం ఆ పార్టీ నుంచి ఒక్కొక్కరుగా బయటకు వెళ్తున్నారు. ఇప్పటికే, ఇండియా కూటమి రూపశిల్పిగా పేరున్న సీఎం నితీష్ కుమార్, ఆర్జేడీతో పొత్తును కాదని, ఇండియా కూటమికి గుడ్‌బై చెప్పి మళ్లీ బీజేపీతో దోస్తీ కట్టారు. ఇక టీఎంసీ చీఫ్, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కాంగ్రెస్‌తో పొత్తులేదని, చివరకు ఆ పార్టీ 40 స్థానాలైనా గెలుస్తుందా.? అంటూ విరుచుకుపడుతున్నారు. ఇక మమతా దారిలోనే ఆప్ కూడా నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమికి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తాకింది. జయంత్ చౌదరి ఆర్ఎల్‌డీ పార్టీ ఉత్తర్ ప్రదేశ్‌లో బీజేపీతో పొత్తుపెట్టుకుంది. సీట్ల ఒప్పందంలో భాగంగా.. ఆర్ఎల్‌డీ రెండు లోక్‌సభ స్థానాలైన బాగ్‌పత్, బిజ్నోర్‌లో పోటీ చేస్తుంది. రాజ్యసభ సీటు హామీ ఇచ్చింది. విలేకరులతో మాట్లాడిని జయంత్ చౌదరి.. దేశ ప్రజల నాడిని ప్రధాని నరేంద్రమోడీ అర్థం చేసుకున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ చేయలేనిది మోడీ దార్శనికత సాధించిందని కొనియాడారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో జయంత్ చౌదరి ఆర్ఎల్‌డీ ప్రభావం ఉంది. జాట్ కమ్యూనిటీలో ఈ పార్టీకి మంచి గుర్తింపు ఉంది. దీంతో ఆ ప్రాంతంలో పొత్తతో బీజేపీ బలపడాలని భావిస్తోంది. మరోవైపు ఇండియా కూటమిలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ మధ్య సీట్ల పంపకాల విషయంలో లుకలుకలు సమసిపోవడం లేదు. జనవరి నెలలో ఆర్ఎల్‌డీకి అఖిలేష్ యాదవ్ ఏడు సీట్లు కేటాయిస్తామని చెప్పినప్పటికీ.. ఏయే సీట్లనే విషయంపై స్పష్టత ఇవ్వకపోవడంతో, బీజేపీతో పొత్తు కుదిరింది.

# కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించాలి

## బీఎస్పీ అధినేత మాయావతి డిమాండ్

ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి9 : ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించాలని బీఎస్పీ అధినేత మాయావతి డిమాండ్ చేశారు. ఇటీవల బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించింది. అనంతరం బీజేపీ అగ్రనేత, కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి కూడా ప్రకటించింది. ఇక తాజాగా శుక్రవారం మరో ముగ్గురికి కూడా కేంద్రం భారత రత్న ప్రకటించింది. మాజీ ప్రధా నులు పీవీ.నరసింహారావు, చరణ్ సింగ్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను అత్యున్నత పౌర పురస్కారంతో కేంద్రం గౌరవించింది. ఈ నేపథ్యంలో దళిత నేత అయిన కాన్షీరామ్‌కు కూడా భారతరత్న ప్రకటించాలని మాయావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్'లో ట్వీట్ చేస్తూ కేంద్రాన్ని కోరారు. నిర్లక్ష్యానికి గురైన దళితుల ప్రయోజనాల కోసం కాన్షీరామ్ చేసిన పోరాటంతక్కువేమీకాదని..ఆయనను కూడా భారతరత్నతో సత్కరించాలని మాయావతి విజ్ఞప్తి చేశారు. ఎల్‌కే అద్వానీ, మాజీ ప్రధా నులు పీవీ నరసింహారావు, చరణ్ సింగ్, ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రదా నం చేసే సమయంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళిత నేతలను నిర్లక్ష్యం చేసిందని మాయావతి ఆరోపించారు. కేంద్రం ప్రకటించిన భారతరత్నాలను స్వాగతిస్తున్న ట్లు ఆమె తెలిపారు. కానీ దళితులను తృణీక రించడం సరైంది కాదని హితవు పలికారు. దళితులపై కూడాకేంద్రం దృష్టి పెట్టాలని ఆమె కోరారు.

# ఎంపీలు ప్రధాని మోడీతో కలిసి లంచ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9 : పార్లమెంట్ క్యాంటీన్‌లో ఎంపీలతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ లంచ్ చేశారు. సడెన్‌గా ప్రధాని తమతో లంచ్ చేయడంతో సదరు ఎంపీలు షాకయ్యారు. శుక్రవారం తన తోటి పార్లమెంట్ సభ్యులతో కలిసి ప్రధాని భోజనం చేశారు. పలు పార్టీలకు చెందిన మొత్తం 8 మంది ఎంపీలను ప్రధాని లంచ్‌కి ఆహ్వానించారు. పార్లమెంట్ క్యాంటీన్‌లో తనతో కలిసి భోజనానికి రావాల్సిందిగా ప్రధాని వారిని అడిగారు. "మిమ్మల్ని నేను అస్సలు శిక్షించను, నాతో రండి" అని ఎంపీలతో ప్రధాని చమత్కరించినట్లు సమాచారం. శాఖాహార భోజనంలో రైస్, దాల్, ఖిచ్డీ, టిల్ కా లడ్డూ వంటివి ఉన్నాయి. ప్రధానితో లంచ్ చేసిన వారిలో టీడీపీ నుంచి రామ్మోహన్ నాయుడు, బీఎస్పీ నుంచి రితేష్ పాండే, బీజేపీ పార్టీ నుంచి లడఖ్ ఎంపీ జమ్యాంగ్ నమ్గ్యాల్, హీనా గవిత్ కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, బీజేడీ నుంచి సస్మిత్ పాత్ర ఉన్నారు. 45 నిమిషాల పాటు ప్రధాని మోడీ ఎంపీలతో ముచ్చటించారు. ప్రధాని జీవనశైలి, షెడ్యూల్ గురించి ఎంపీలు అడిగారు. ఇది పూర్తిగా అసాధారణమని, ఎంపీల క్యాంటీలో ప్రధానిని కలవడం మంచి విషయమని లంచ్‌లో పాల్గొన్న ఒక ఎంపీ చెప్పారు. లంచ్ భేటీలో నవాజ్ షరీఫ్‌ని కలిసేందుకు పాకిస్తాన్ వెల్లడం, విదేశీ పర్యటనలు, స్టాచ్యు ఆఫ్ యూనిటీ మొదలైన వాటి గురించి ప్రధాని మాట్లాడారు. అబుదాబిలో నిర్మితమవుతున్న అతిపెద్ద హిందూ ఆలయం గురించి ఎంపీలకు వివరించారు. సమాచారం ప్రకారం.. ప్రధానితో లంచ్ గురించి ఎంపీలకు మధ్యాహ్నం సమాచారం వచ్చినట్లు తెలిసింది.



# పోటాపోటీ పత్రాలతో ఎన్నికల వేడి !

ఎన్నికల ముందు ఎవరికి వారు తమ గళాన్ని వినిపిస్తున్నారు. అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ బ్లాక్ పేపర్ విడుదల చేయగా, కేంద్రం ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేసింది. ఇలా పరస్పర విమర్శలకు పెద్దపీట వేవారు. ఎన్నికల వేళ తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. అయితే ప్రజలు ఎవరేంటన్నది గుర్తిస్తారు.రాష్ట్రపతి ప్రసంగాని కి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. నెహ్రూ మొదలు రాహుల్ వరకు విమర్శలు గుప్పించారు. అలాగే కాంగ్రెస్ పాలనాతీరును ఎండగట్టారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రతిపక్షాన్ని దెబ్బతీయాలన్న తలంపుతో బిజెపి, గత పదేళ్ల బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్న సంకల్పంతో ప్రతిపక్షం గురువారం పార్లమెంటు వేదికగా రణానికి దిగాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో తాము సమర్థంగా పనిచేస్తున్నామని, గత యూపి హయాంలో జరిగిన దివాళాను సరిచేశామని నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దశాబ్దం క్రితం నాటి యుపిఎ ప్రభుత్వంపై దాడి చేయడమే లక్ష్యంగా 59 పేజీల శ్వేతపత్రాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనికి కౌంటర్‌గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 'బ్లాక్ పేపర్' పేరుతో 54 పేజీల పత్రాన్నొకదానిని రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మొత్తంగా పరస్పర విమర్శలు లక్ష్యంగా ఇరు పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయని చెప్పాలి. పార్లమెంట్ వేదికగా ఇప్పుడు ఇదే ప్రధాన అంశంగా మారింది.దేశ ఆర్థిక స్థితిగతులపై లోక్‌సభ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతూ, యుపిఎ పాలన పై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మోడీ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థ దివ్యంగా వెలిగిపోయిందని వెల్లడించారు. స్థూల ఆర్థిక కొలబద్ద ప్రకారం చూసినా యుపిఎ కన్నా ఎన్డీయే ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ తీరు చాలా మెరుగ్గా వుందని ఆమె ఆ పత్రంలో సెలవిచ్చారు. యుపిఎ అవినీతి, ధరలు, చెడ్డ అప్పులు, విధానపరమైన అనిశ్చితితో భారత వ్యాపార వాతావరణాన్ని దెబ్బ తీసిందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి ఆర్థిక వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉందని అన్నారు. పబ్లిక్ ఫైనాన్స్, ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం యుపిఎలో పెరిగిపోయిందని ఆమె ఆరోపించారు. ఎప్పటిలానే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాహుల్ గాంధీవరకు కాంగ్రెస్ నాయకుల పై మోడీ ప్రభుత్వం తన అక్కసునంతా ఈ శ్వేత పత్రులో వెళ్లగక్కింది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా బిజెపి ఇటీవల వరుస దాడులకు దిగుతోంది. దానికి కొనసాగింపుగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకొచ్చిన ఈ శ్వేత పత్రంలో గత ప్రభుత్వ అసమర్థను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. గత పదేళ్ళ కాలాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసినట్లైతే, గత ప్రభుత్వం వదిలిపెట్టిన సవాళ్ళన్నింటినీ విజయవంతంగా అధిగమించగలిగామని సంతృప్తికరంగా చెప్పగలుగుతామంటూ ఆ పత్రంలో ప్రభుత్వం పేర్కొంది. అయితే అంతటితో అగలేదు. అమృతకాలం ఇప్పుడే ప్రారంభమైందని, 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించా లన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇది కర్తవ్య కాలమని ఆమె తన పద గాంభీర్యాన్నంతటినీ ప్రదర్శించారు. అంతకుముందే కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బ్లాక్ పేపర్‌ను గురువారం రాజ్యసభలో ప్రవేశపెడుతూ పదేళ్ల నరేంద్ర మోడీ పాలన వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. బిజెపి హయాంలో అధిక ధరలు, అంతులేని నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆ పత్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ తన వైఫల్యాలను దాచిపెట్టి ఎంతసేపు ప్రతిపక్షాలను ఆడిపోసుకుంటారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవాలను తెలియజే సేందుకు ఈ బ్లాక్ పేపర్ ప్రవేశ పెట్టామని ఖర్గే అన్నారు.మోడీ పదేళ్ల పాలనలో జిడిపి వృద్ధి రేటు ఇదివరకెన్నడూ లేని విధంగా 5 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరుకుంది. దేశం చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కొం టోంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఛిన్నా భిన్నమైంది. నిపుణులు దేశం విడిచి వెళ్లిపోతున్నారు. ఆర్థికమాంద్యం వెంటాడుతోందని పేర్కొన్నారు. 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోవడం, నోట్ల రద్దు, లోపభూయిష్ట జిఎస్‌టి వంటి ఆర్థిక విపత్తులు మోడీ సర్కార్ పుణ్యమేనని బ్లాక్ పేపర్ విమర్శించింది. ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల మిలియన్ల మంది రైతులు, రోజువారీ కూలీకార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించేందుకు నిరాకరించింది. ఇప్పుడు దేశంలో 'మొదానీ రాజ్' సాగుతోంది అని ఆ పత్రం ధ్వజమెత్తింది. ఆర్థిక నేరగాళ్లకు సురక్షితమైన స్వర్గధామాలను తొలగిస్తామని చెప్పిన మోడీ దానికి భిన్నంగా క్రోనీ క్యాపిటలిజాన్ని పెంచిపోషిస్తున్నారు. సామాజిక అన్యాయం కింద, గత దశాబ్దంలో 'మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలపై క్రూరమైన వివక్ష, అణచివేత' కొనసాగుతోంది. 'ద్వేషం, మత పరమైన సమీకరణలు , దేశ సామాజిక నిర్మాణ చట్రాన్ని నాశనం చేస్తున్నాయి. 'అగ్నిపథ్' పేరుతో సైన్యాన్ని ప్రభుత్వం అణగదొక్కిందని. ఇడి, సిబిఐ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులను వేధించే సాధనాలుగా మార్చేసింది. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు, ఆర్‌బిఐ వంటి స్వతంత్రతపైనా దాడులకు దిగుతోందని బ్లాక్ పేపర్ విమర్శించింది. మొత్తంగా పోటాపోటీగా పత్రాలు విడుదల చేశారు. ఎవరికి వారు పరస్పర విమర్శలకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తంగా పార్లమెంట్ వేదికగా ఎన్నికల ప్రచారం మొదల య్యిందని చెప్పకనే చెప్పారు.

# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

## ఫిబ్రవరి10..విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ వర్ధంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

19వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనే కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి.విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మర్చి 27,1845 - 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యులుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు.రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు.1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు.ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది.రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు



యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుం డా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం - శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది.ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది.దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్- కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతు న్న ప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్- కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షిం చు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్ది మంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కు లు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయ మునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్త రాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది.1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణా లు కనుగొని విశేష సేవలందిం చినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతి ఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చా డు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధ నకు పేటెంట్ హక్కులను తిరస్కరి ంచాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండా లని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరా దని కోరుకున్నాడు.

రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కీ మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు. నవంబరు 2004 లో పరమాణు సంఖ్య 111 గా గల మూలకానికి ఆయన పై గౌరవార్థం రాంట్జెనీయం (ఆర్.జి) అని ఐయుపిఎసి సంస్థ నామకరణం చేసింది. ఐయుపిఎసి కూడా ఈ పేరును నవంబరు 2011 లో దత్తత తీసుకుంది.

# "మత్స్యకిసాన్ పథకాన్ని వినియోగించుకోవాలి"



- ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు పిట్టల రవీందర్

హైదరాబాద్-ప్రజామంటలు

భారత దేశంలోని మత్స్యరంగంతోపాటు ఆక్వా కల్చర్ రంగాలను సమగ్రంగా అభివృద్ధి పరిచేందుకు "మత్స్యకిసాన్ సమృద్ధి సహయోజన" పథకాన్ని జోడించే ప్రతిపాదనలకు గురువారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల :తెలంగాణ ఫిషరీస్ సొసైటీ" వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.2020-21 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 20,050 కోట్ల రూపాయల భారీ నిధులతో అమలులోకి తెచ్చిన "ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన" పథకానికి అనుబంధంగా ఈ పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు అమలు చేస్తారు. ఈ పథకం అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం మరో 6000 కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా మత్స్యరంగాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచడంతో పాటు మత్స్యకారుల సంక్షేమం కోసం అమలులోకి తెచ్చిన ఈ పథకాన్ని తెలంగాణలోని మత్స్య సహకార సంఘాలు, మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని పిట్టల రవీందర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం మధ్య మంత్రిత్వ శాఖ ద్వారా అమలు జరుపుతున్న ఈ మధ్యకిసాన్ అభి వృద్ధి సహా యోజన పథకం కోసం అం చనా వేసిన 6000 కోట్ల విధులలోసగభాగం ప్రపం చ బ్యాంకు సమకూరు స్తున్నదని మిగిలిన సగభావం అంతర్గత వన రుల ద్వారా సమీక రించాలని నిర్ణయించి నట్లు ఆయనఒక ప్రకటనలో తెలిపారు దేశవ్యాప్తంగా సుమారు 5500 మత్స్య సహకార సంఘా లతో పాటు, మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సుమారు6.4లక్షల మత్స్యకారులకు ప్రయో జనం చేకూరు తుందని, అదేవిధంగా కొత్తగా సుమారు లక్ష 70 వేల మందికి అదనంగా ఉపాధి అవకాశాలు కలిగించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన తెలిపారు. "ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన"పథకానికి అనుబంధంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న "మత్స్య రంగమౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి" (ఎఫ్ఐడిఎఫ్)కి తాజాగా రూపొందించిన "మత్స్య కిసాన్ సమృద్ధి యోజన" పథకాన్ని అనుసం ధానం చేసి రానున్న మూడేళ్ల కాల పరిమితి లో అమలు చేయాలని నిర్ణయించడం ఆహ్వాని ంచదగిన పరిణామమని పిట్టల రవీందర్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా అమలు జరుపు కున్న "ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన" పథకం ద్వారా అందుబాటులోకి వచ్చిన అవకాశాలను తెలంగాణ మత్స్యరంగం అభివృద్ధికిగాని రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమానికి గాని వినియోగించుకోవడంలో తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించాలని ఈ పథకాలపై మత్స్యకారులకు మత్స్య సహకార సంఘాలకు అవగాహన కల్పించడంలోనూ పూర్తిస్థాయిలో ఎలాంటిప్రయత్నాలుచేయలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని మత్స్య కారుల సంక్షేమాన్ని మత్స్యరంగం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కొత్త ప్రభుత్వం మరింత శ్రద్ధ తీసుకొని కేంద్ర ప్రభుత్వం తాజాగా అందుబాటులోకి తెచ్చిన "మత్స్య కిసాన్ సమృద్ధి సహయోజన"పథకాన్ని సద్వినియోగపరు చుకోవాని పిట్టల రవీందర్ సూచించారు.

# తెలంగాణపై పట్టుకోసం బిజెపి యత్నం



- కరీంనగర్‌లో మళ్లీ గెలుపు కోసం బండి పట్టు
- యాత్రతో ప్రజల్లో పట్టుకు ప్రయత్నాలు

కరీంనగర్,ఫిబ్రవరి9 : దేశవ్యాప్తంగా ఏర్పడిన సానుకూల వాతావరణంలో భాగంగా కరీంనగర్‌లోనూ బీజేపీ పట్ల గతం కంటే మెరుగైన పరిస్థితులు ఉన్నాయని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నది. ఈ వాతావరణాన్ని మరింత సానుకూలంగా మార్చుకునేందుకు కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను కూడా ప్రజల వద్దకు చేర్చి వారు పొందుతున్న లబ్దిలో మోదీ ప్రభుత్వ వాటా కూడా ఉందనే అవగాహన కల్పించాలని భావిస్తున్నారు. నియోజకవర్గంలోని నాలుగు లక్షల హిందూ కుటుంబాలకు అయోధ్యలోని శ్రీరామ చిత్రపటాలను పంపిణీ చేయనున్నారు. గతంలో చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంతో తెలంగాణాలో బీజేపీ రూపురేఖలే మారిపోయాయి.. అదే తరహాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపడుతున్న ప్రజాహిత యాత్రతో నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతోంది. రాబోయే ఎన్నికల్లో ఎంపీ సీటుతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం. రాష్ట్రంలో బీజేపీ పవనాలు వీస్తున్నాయి. 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకెళుతున్నాము. కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి మరోమారు లోక్‌సభపై బండి సంజయ్ ఆసక్తిగా ఉన్నారు. ఆయన ఇప్పటికే ప్రచారంలో బిజీగా ఉన్నారు. అలాగే యాత్రకు కూడా రంగం సిద్ధం చేశారు. ఇకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా పోటీకి సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ జిల్లాలో భాజపాకు మంచి పట్టు ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బండి సంజయ్ భారీగా ఓట్లను రాబట్టారు. అదే ఉత్సాహంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానంను ఓటర్ల సహకారంతో దక్కించుకోవాలని బిజెపి భావిస్తోంది. ఇక్కడ బిజెపి ప్రధాన కార్యదర్శి మురలీధర్ రావు పోటీ చేస్తారన్న ప్రచారం ఉంది. కానీ సిట్టింగ్‌కే టిక్కెట్ అన్నది ఖరారు అయ్యింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టి కృషితో కరీంనగర్ భాజపా అభ్యర్థి బండిని మరోమారు గెలుపించు కోవాలని పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా మళ్లీ కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా భాజపా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి వివరించాలని బండి కార్యకర్తలకు సూచించారు. ఇదే ఎజెండాగా యాత్రకు సిద్ధం అవుతున్నారు. అవినీతిరహిత పాలన భాజపా ద్వారానే సాధ్యమైందన్నారు. సంస్థాగత నిర్మాణంలోని లోపాలను సవరించుకొని కార్యకర్తలను పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఎరువుల కార్మాగారం ఏర్పాటు ప్రధాని మోదీతోనే సాధ్యమైం దన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో మరోదఫా విజయం సాధిస్తామని బండి సంజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో పట్టు సాధించాలని బీజేపీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో బీజేపీ అత్యధిక పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించింది. కరీంనగర్‌లో మళ్లీ విజయ సాధించేందుకు సిట్టింగ్ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ప్రజాహిత యాత్ర పేరిట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో పర్యటించాలని నిర్ణయించారు. తొలి విడతలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలలో 119 కిలో మీటర్ల యాత్ర చేసేందుకు ఆయన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. 10న కొండగట్టులో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేడిపల్లి నుంచి సంజయ్ తన యాత్రను ప్రారంభించా లని నిర్ణయించుకున్నారు. 119 కిలోమీటర్ల ఈ యాత్రను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న తంగళ్లపల్లిలో ముగింపు సభను నిర్వహించనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేలోగానే తన యాత్రను పూర్తి చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు రోజుల చొప్పున యాత్ర ఉండేలా రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసుకున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లోని అన్ని మండలాలను చుట్టివచ్చేలా, అత్యధిక సంఖ్యలో గ్రామాల్లోకి వెళ్ళి ప్రజలతో మమేకం కావాలని, వారి సమస్యలను అడిగితెలుసుకొని పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకోవాలని ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం వెచ్చించిన నిధులను, అలాగే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తారు. ప్రతి గ్రామంలో ఆ గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా అందించిన నిధుల వివరాలను తెలుపుతూ ఫ్లెక్సీలను, హోర్డింగ్‌లను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్రం నుంచి వస్తున్న నిధులపై అవగాహన కల్పించనున్నారు. అన్ని మండలాలతోపాటు మున్సిపాలిటీలు కవర్ అయ్యేలా రూట్‌మ్యాప్‌ను రూపొందించుకుంటున్నారు. ఈనెల 10న తొలి విడత పాదయాత్రను కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి మేడిపల్లి మండల కేంద్రం నుంచి ప్రారంభిస్తారు. అక్కడ నుంచి కొండాపూర్, రంగాపూర్, బీమారం, మన్నెగూడ, బొమ్మెన, దూలూరు, సిరికొండ, కథలాపూర్ గ్రామాల వరకు యాత్ర నిర్వహిస్తారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వాహనాల్లో వెళుతూ గ్రామాల్లో ప్రజలందరిని కలుస్తూ పాదయాత్ర నిర్వహిస్తారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 90వేల పైచిలుకు మెజారితో గెలుచుకున్న కరీంనగర్ స్థానంలో ఈసారి భారీ మెజార్టీని సాధించి బీజేపీ కంచుకోటగా మార్చుకోవాలని భావిస్తున్నారు.


# పరమ పవిత్రం... మాఘమాసం

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

హైందవ సాంప్రదాయంను అనుసరించి ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉంది. మాఘ ఫాల్గుణాలు శిశిర రుతువులో ఉంటాయి. సంవ త్సరంలో పదవ మాసమూ, హేమంత రుతువు లోని రెండో మాసమూ అయిన పుష్యం తెలుగు వారికి శూన్యమాసం. సంవత్సరం లోని నాలుగవ మాసమూ, గ్రీష్మ రుతువులోని రెండవ మాసమూ అయిన ఆషాఢం కూడా తెలుగు వారికి శూన్య మాసమే. శూన్య మాసాలు శుభ శోభనాలకు పనికిరానివి. ఒక సంవత్సరం చివరి పాదంలో వచ్చే పుష్య మాసానికి, మరు సంవత్సరం రెండవ పాదంలో వచ్చే ఆషాఢానికీ మధ్య ఆయిదు మాసాల తేడా ఉంటుంది. మాఘం, ఫాల్గుణం, చైత్రం, వైశాఖం, జ్యేష్టంలకు "మాఘాది పంచకం" అని పేరు. ఇవి శుభకార్యాలకు అనుకూల కాలం. వాన, చలి అంతగా ఉండక, వస్త్ర గృహ సమస్య ఇబ్బంది కలిగించక, ధాన్యలక్ష్మి ఆరు బయట విరివిగా మసలే కాలమిది. శాక పాకాలు సమృద్ధిగా, అనుకూలంగా ఉండే మాస పంచకానికి తొలిమాసం మాఘం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించేవారు. మాఘమాసం మహిమ అఘము అనే పదానికి సంస్కృతంలో పాపము అని అర్థం. మాఘము అంటే పాపాలను నశింప చేసేది అనే అర్థం. ఈ మఘాధిపత్యాన క్రతువులు జరిగే మాసం గనుక మాఘ మాసమైంది. సంవత్సరంలో పదకొండవ మాసమైన మాఘంలో గృహ నిర్మాణాలు ఆరంభిస్తే సంపత్తి కలుగ గలదని మత్స్య పురాణం స్పష్ట పరుస్తున్నది. మాఘ మాసపు ఆది వారాలు మహిమాన్వితాలు. ఈ రోజులలో సూర్యపూజ చేసిన వారికి ఆరోగ్య, భోగ భాగ్యాలు కలుగుతాయని పద్మ పురాణాధారం. కార్తీకంలో "దీపానికి" ఎంత ప్రాధాన్యత ఉందో, మాఘ మాసం లో "స్నానానికి" అంత ప్రాముఖ్యత ఉంది. మరమేశ్వరుడు లింగరూపంలో ఆవిర్భవించింది ఈ మాసంలోనే. శుక్ల పక్ష చవితి" దీనిని "తిల చతుర్థి"అంటారు. దీన్నే "కుంద చతుర్థి" అని కూడా అంటారు. "మాఘంలోనే వసంత పంచమి నాడు జ్ఞాన స్వరూపిణి సరస్వతీ దేవి జన్మించింది. ఆరోగ్యం ప్రసాదిం చమని కొలిచే కాల చక్రాత్మగా పిలువబడే ప్రత్యక్ష దైవమైన



సూర్య భగవానుని జయంతి "రథ సప్తమి"గా పిలువబడే మాఘ శుక్ల సప్తమి. సూర్యుడు తనను పూజించిన సత్రాజిత్తుకి ఈ రోజునే "శమంతకమణి" హనుమంతునికి ప్రసాదించాడు. వ్యాకరణ శాస్త్రాన్ని యజమానికి యజుర్వేదాన్ని బోధించాడు. మకర లగ్నంలో సూర్య భగవానుడు ఉండే సమయాన స్నానం ఫలితం కోటి జన్మాల పుణ్య కార్యాలతో లభ్యం కానిదని చెపుతారు. శుక్లపక్షంలో రోహిణి నక్షత్రం ఉన్న అష్టమి (భీష్మాష్టమి తిథినాడు మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తిన ప్రకాశిస్తూ ఉండగా అభిజిత్ లగ్నంలో భీష్మ పితామహుడు ప్రాణ త్యాగం చేశాడు. మాఘ పూర్ణిమను 'మహా మాఘం' అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. మహా మాఘి ఇది విశేష పర్వదినం. కృష్ణ పాడ్యమి సౌభాగ్య ప్రాప్తి వ్రతం చేస్తారు. కృష్ణ సప్తమి నాడు సర్వాప్తి సప్తమి వ్రతం, సూర్య వ్రతాలు ఆచరిస్తారు. అష్టమినాడు మంగళా వ్రతం చేస్తారు. కృష్ణ ఏకాదశిని విజయ ఏకాదశి అని, రామసేతు నిర్మాణం పూర్తి అయిన రోజుని చెబుతారు. ద్వాదశినాడు తిల ద్వాదశీ వ్రతం జరుపుతారు. త్రయోదశిని ద్వాపర యుగాదిగా పేర్కొంటారు. చతుర్దశి మహాశివ రాత్రి పర్వదినం వ్రతం జరుపుతారు. చివరిద్కైన కృష్ణ అమావాస్య నాడు పితృశ్రాద్ధం చెయ్యడం అధిక ఫలప్రదనని విశ్వాసం. మాఘమాసంలో ఉషఃకాల స్నానం పుణ్యప్రదం. సూర్యుడు ఉన్న మకర రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్యకిరణాలు ఒక ప్రత్యేక కోణంలో భూమిని చేరుతాయి. ఆ సమయంలో సూర్య



కిరణాల్లో ఉండే అతినీల లోహిత, పరారుణ కిరణాల మార్పులొస్తాయి. సూర్యుడు మకర రాశిగతుడు అయినప్పటి నుండి ప్రాతఃకాల స్నానాలు తప్పక చేయాలి. మాఘ మాసంలో ఉ షఃకాల సమయాన నదులలో, చెరువులలో, మడుగులలో, కొలనులలో, తుదకు బావులలో స్నానం చేస్తే ప్రయాగ స్నాన ఫలితం దక్కుతుంది.

"గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు". గంగ, గోదావరి, కావేరి లాంటి పవిత్ర నదులను తలుచుకుని, పుణ్య స్నానం ఆచరించాలి. సూర్యుడికి అర్ఘ్యం ప్రదానం చేయాలి. అశక్తత చేత నిర్ణీత సమయ మందు స్నానం చేయ జాలని వారు పొద్దు పొడిచిన జాములోగా చేయాలి. చలికి వెరవకయే, మంచు ఆవరించి ఉన్న నదీ జలాలలో, స్నానం శ్రేష్ఠమని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్నానానంతరం శివాలయాలకు వెళ్ళి, నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే సకల దోష పరిహారం కాలదనే విశ్వాసం. మాఘమాస అరుణోదయ స్నానం, అరుణోదయ దీపారాధనం, తిల దానం, తిల భక్షణం ఉత్కృష్ట మైనవి.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెల్లడి**

జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):



సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా. బి.ఎం వినోద్ కుమార్, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, వలస కార్మికుల నాయకురాలు సిస్టర్ లిజీ జోసెఫ్ శుక్రవారం జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఈ బడ్జెట్ లో గల్ఫ్ సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. అసెంబ్లీ లాబీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను కలిసి గల్ఫ్ సంక్షేమం అంశాన్ని వారి దృష్టికి తీసికెళతానని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారని భీం రెడ్డి తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు విషయం ఇదివరకే సీఎం దృష్టికి తీసికెళ్లానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## మంచి నీటి స్పెషల్ డ్రైవ్



కోరుట్ల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):

మంచి నీటి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వార్డ్ నెంబర్ 3 సాయిరాం పుర కాలనీ లో మోర్తాడు లక్ష్మీనారాయణ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ మంచినీటి వినియోగం గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని ఎక్కడైతే నీటి కులాయి నీళ్లు రాని ఇండ్లలో తక్షణమే రిపేర్లు చేస్తూ ఆ ఇళ్లలో మంచినీళ్లు వచ్చే విధంగా పురపాలక సంఘ ఇంజనీరు లక్ష్మి కాలనీ వాసులకు జాగ్రత్తలు తెలియజేస్తూ వారి సిబ్బంది ద్వారా పనులు చేయించారు. అదేవిధంగా నీటి కుళాయిలకు సంబంధించిన బిల్లులు పురపాలక సంఘమునకు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధి కొరకు పాటుపడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ నీటి కులాయి ఇంచార్జ్ రాజలింగం లైన్మెన్లు సిబ్బంది వార్డు ప్రజలు జగదీష్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఖైర్ చాలెంజర్స్ క్రికెట్ టీంకు టీ షర్ట్స్ అందజేత

**అందజేసిన సామాజిక కార్యకర్త అక్బరుద్దీన్**

కోరుట్ల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):




కోరుట్ల పట్టణంలో కోరుట్ల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ ఆల్ ఖైర్ చాలెంజర్స్ క్రికెట్ టీం కు సంబంధించిన టీషర్ట్సను క్రికెట్ క్రీడాకారులకు సామాజిక కార్యకర్త అక్బరుద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందించడం సంతోషంగా ఉందని, క్రీడాకారులను ఉద్దేశించి ఆటలో గెలుపు ఓటములు సహజమని గేమ్స్ స్పిరిట్ తో క్రీడాకారులు ఆడాలని అన్నారు. కోరుట్ల పట్టణానికి గొప్ప పేరు తీసుకురావాలని క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వంకు చాలా మేలు చేస్తాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో మహమ్మద్ సుజాయిత్ అలీ, సీనియర్ క్రికెటర్ వాజిద్,నసిర్ అలీ,ఇర్ఫాన్, మోహసీన్, ఏ.ఆర్ అధినేత రిహాన్,ఫహీం, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లీజు టెండర్ బహిరంగ వేలం



జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):

పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయము ధర్మశాల కు సంబంధించిన సర్వేనెంబర్ 171 నందు సుమారు విస్తీర్ణం రెండు ఎకరాల భూమిలో ఒక సంవత్సర కాల పరిమితితో తేదీ: 01/04 /2024 నుండి 31/03/2025 వరకు వివిద ఎగ్జిబిషన్, సర్కస్ నిర్వహణ నిమిత్తం లీజుకు ఇచ్చుటకు గాను సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం తేదీ: 09/02/2024 శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ చంద్ర శేఖర్ పరివేక్షణలో సదరు దేవాలయ ప్రాంగణంలో రెండోవ సారి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు ఆలయ ఈఓ పి.వేణుగోపాల్ తెలిపారు. ఈఓ మాట్లాడుతూ ఇట్టి వేలం పాటలో రూ. 22,05,000 గుర్రాల వంశీ కృష్ణ ( ఫన్ టైం ఎగ్జిబిషన్) హెచ్చు పాటదారునిగా నిలిచినట్టు ఈవో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమములో ఈఓ విక్రమ్ సిబ్బంది రవీందర్, భార్గవ్, రజినీకాంత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలి

- వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి
- ఎస్టియు జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం తీర్మానం

జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):




రాష్ట్రంలో పనిచేస్తున్న ఐదు లక్షల పైబడి ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర రాజధానిలో అన్ని విభాగాలతో కూడిన ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది. శుక్రవారం స్థానిక విద్యానగర్ లోనీ ఎస్టియు భవన్ లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ అధ్యక్షతన జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జరిగింది..ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వంలో ప్రధాన భాగమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఏదైనా దీర్ఘకాలిక, అత్యవసర అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇ హెచ్ ఎస్ పథకం పూర్తిగా ఫెయిల్ అయిందని అలాగే మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యంలో 20 ఏళ్ల క్రితం మెడికల్ బోర్డు రూపొందించిన ఖర్చుల నిబంధనల పట్టికనే ఇంకా ఇప్పటికీ పరిగణనలోకి తీసుకుంటూ ఉద్యోగికి వైద్య ఖర్చులు చెల్లిస్తున్నారని ఇది ఎంత మాత్రం సరిపోవని వారు వివరించారు. సింగరేణి కార్మికులకు ప్రత్యేక ఆసుపత్రులు ఉన్నట్టే , రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సైతం పాత పది జిల్లాల కేంద్రాల్లో ఉచిత నాణ్యమైన వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న మూడు డిఏలు, పిఆర్సి బకాయిలు ఈ ఫిబ్రవరి మాసంలోనే చెల్లించాలని కోరారు. ఈ వేసవి సెలవుల్లోనే నిలిచి పోయిన బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, మేకల ప్రవీణ్, శివ రామకృష్ణ, గంగాధర్, తిరుపతి రెడ్డి, నరేశ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దోమల, కుక్కల బెడదలను నివారించండి



ధర్మపురి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):

ధర్మపురి పట్టణంలో దోమల నివారణ, కుక్కల బెడద నివారణ కోసం ధర్మపురి బీజేవైఎం పట్టణ శాఖ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని ప్రజలు దోమల వలన వివిధ అనారోగ్యాలకు గురవుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై వెంటనే తగు జాగ్రత్తలు తీసుకొని ఫాగింగ్ మిషన్ ద్వారా వాడ వాడ కు ఇంటి ఇంటికి దోమల నివారణ చేపట్టి ధర్మపురి పట్టణ ప్రజలకు ఎటువంటి ఆనారోగ్య ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పట్టణంలో కుక్కల బెడద కూడా చాలా ఎక్కువ ఉన్నందున ప్రజలు, స్కూల్ పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని కావున దీనిపై కూడా దృష్టి సారించగలరని, వెంటనే తగు పనులు ప్రారంభించవలసిందిగా కోరుతూ భాజపా , బిజేవైఎం నేతలు ధర్మపురి పట్టణ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బెజ్జరపు లవన్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సురేందర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి బండారి సత్యనారాయణ, నారవేణి మూర్తి , మండలోజీ సూరజ్, బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ దీవిట్టి శ్రీధర్, ఆనందాసు నవీన్, బండారి గణేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో మహాలక్ష్మి గ్యాస్ కనెక్షన్స్ పర్యవేక్షణ చేసిన అధికారులు

భీమదేవరపల్లి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):



తెలంగాణ ప్రభుత్వం ఎల్పిజి గ్యాస్ సిలిండర్లపై రాయితీలు కల్పిస్తుంది. మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా తనిఖీ చేయడానికి గ్యాస్ కనెక్షన్ లబ్ధిదారుల ఆన్లైన్ అప్డేట్ పలు గ్రామాలలో అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలం లోని కొత్తపల్లి, ముత్తారం, కొత్తపల్లి మల్లారం, వీర్ల గడ్డ తండా, ధర్మారం గ్రామాలలో అడిషనల్ డిఆర్డిఓ పి. శ్రీనివాసరావు, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, ఈసీ శ్రీధర్, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీల ఆధ్వర్యంలో పరిశీలించారు.

## పీవీకి భారతరత్న రావటం చాలా గర్వంగా ఉంది

**ఎన్. ఎస్.యు.ఐ లీడర్ గా పీవీని కలుసుకున్న జ్ఞాపకాలు నెమరు**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్**

భీమదేవరపల్లి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):



మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న రావటం పట్లరాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీవీ జాతి మరువలేని నేత అని, దేశ ఆర్థిక వ్యవస్థకు పీవీ ఆయువుపట్టుగా నిలిచాడు అని అన్నారు. పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలే ప్రస్తుతం దేశం అనుభవిస్తుందని అన్నారు. ఏఐసిసి అధ్యక్షులుగా పీవీ ఉన్నపుడు, ఎన్ఎస్ యూఐ అధ్యక్షునిగా పీవిని చాలా సార్లు కలిసిన అనుభవం ఉందని మంత్రి పొన్నం అన్నారు. పీవీ పుట్టిన గడ్డకు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మంత్రి పొన్నం అన్నారు.

## స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మురికి కాలువలు పరిశీలిస్తున్న ఎంపీడీవో

గొల్లపల్లి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమం భాగంగా కుర్మా వాడలో పర్యటించి మురుగునీటి డ్రైనేజీ కాలువలు దగ్గర నీటి నిల్వల ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ చూసుకోవలనీ రోగుల బారిన పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా, ఆరోగ్యశాఖ ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి మధు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (10-02-24)D_times of varha main (13-2).qxd 2/10/2024 1:12 AM Page 5



# భారతదేశ కీర్తిని దశ దిశలా చాటిన పీవీకి భారతరత్న

- పీవీతో ఉన్న ఫోటోలతో జ్ఞాపకాల నెమరు
- హర్ష వ్యక్తం చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు
- కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్





**భీమదేవరపల్లి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):** మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు భారత దేశ కీర్తి ప్రతిష్టలను ఉన్నత స్థాయికి చేర్చారని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ అన్నారు. భారత ప్రభుత్వం పీవీ నరసింహారావు కు భారతరత్న ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పీవీ బహుభాషా కోవిదుడని, గొప్ప పరిపాలన దక్షుడని శాసనసభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా ముఖ్య మంత్రిగా, కేంద్ర మంత్రిగా ప్రధానమంత్రిగా ఎన్నో పదవులను నిర్వహించాలని పదవులకు వన్నె తెచ్చారని, మచ్చలేని జీవితాన్ని గడిపారని ప్రశంసించారు. నాడు మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్లపాటు నడిపి తన రాజకీయ చాణక్యత ప్రదర్శించారన్నారు. నాడు అప్పుల ఊబిలో కూరుకుపోయిన భారతదేశాన్ని తన ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధి విషయంలో పరుగులు పెట్టించారని, నాడు పీవీ తీసుకున్న నిర్ణయాల వల్లనే నేడు అభివృద్ధి సాధ్యం అవుతోందని గుర్తు చేసుకున్నారు. పీవీ తీసుకున్న నిర్ణయాల ఫలితంగా నేడు భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి విషయంలో దూసుకు పోతోందని, సరళీకృత ఆర్థిక విధానాలు ప్రవేశ పెట్టడం ద్వారా పారిశ్రామిక రంగంలో ఎన్నో పెట్టుబడులు వచ్చాయని, తద్వారా కోట్లాదిమందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని అన్నారు. పివి లేని ఆధునిక భారతదేశాన్ని మనం ఊహించుకోలేమని పేర్కొన్నారు. పివి కి తమ కుటుంబంతో ఎంతో అనుబంధం ఉందని, ఆయన స్వగ్రామం భీమదేవరపల్లి మండలం వంగర నాడు హుజురాబాద్, నేడు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉండడం, పీవీ మన ప్రాంత ముద్దుబిడ్డ కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మొత్తం ప్రపంచమే గర్వించదగ్గ నేత అని కొనియాడారు. పీవీకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్‌కు వ్యతిరేకంగా కార్యకర్తల ఆందోళన

- బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ కు టికెట్ ఇవ్వొద్దు అని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య కు పాల్పడిన బిజెపి కార్యకర్త సతీష్

**జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):**

నాంపల్లిలోని బిజెపి కార్యాలయం ముందు జగిత్యాల బిజెపి నాయకుల ఆందోళన బీజేపీ సీనియర్ నాయకులు పెద్ద మొత్తం లో కార్యకర్తలు పాల్గొన్నారు నిజామాబాద్ ఎంపీ టికెట్ అరవింద్ కు ఇవ్వొద్దని డిమాండ్. ఎంపీ అరవింద్ కి మరోసారి ఎంపీ టికెట్ ఇస్తే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి అన్ని నియోజకవర్గ స్థాయిలో ఉద్యమాలు చేయాల్సి వస్తుందని బిజెపి సీనియర్ నాయకులు హెచ్చరించడం జరిగింది. ఎంపీ గా గెలిచిన అరవింద్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నాడు. గత 30 ఏళ్ళు గా పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులను కార్యకర్తలను పట్టించుకోపోవడం సిగ్గుచేటు పార్టీ కార్యకర్తలను పట్టించుకోని ఎంపీ ప్రజలను పట్టించుకుంటాడా అని కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏ సిఎస్ రాజు, సీపెల్లి రవీందర్, లింగంపెట శ్రీనివాస్ , ఆంకర్ సుధాకర్, సిటి చంద్ర శేకర్ రావు, విద్యటకుర్, మాడిషెట్టి మల్లేశం, వెడ్మాల వెంకన్న, ఎర్ర శ్రీనివాస్, భూమయ్య, అశోక్, గోయకర్ మహేందర్, గాధాసు బోమయ్య, బర్ర ప్రమోద్, కస్తూరి లక్ష్మణ్ రెడ్డీ, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఓబీసీ జాతీయ సదస్సులో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

**కరీంనగర్ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):**




ఢిల్లీ లో నిర్వహించిన ఓబీసీ జాతీయ సదస్సులో కరీంనగర్ నుండి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు ,ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీస్ ఆనంద్ లు పాల్గొన్నారు.శుక్రవారం న్యూఢిల్లీ లోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఓబీసీ జాతీయ మహా సభలో జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ కుల జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.బీసీ జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రానికి విన్నవించారు.కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా బిల్లులో బీసీల వాట స్పష్టంగా చేర్చాలని డిమాండ్ చేశారు.దేశంలో జంతువుల లెక్కలు తేల్చాలని కేంద్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని కానీ ఎన్నో సంవత్సరాలుగా బీసీల జనగణన చేపట్టాలని డిమాండ్ ను పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. జాతీయ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా కనకాల శ్యామ్ కుర్మా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని రాష్ట్రాల నాయకులు శ్యామ్ కుర్మ ని సన్మానించారు.

## పి.హెచ్.సి. లో ఆశ ఏ నేమ్స్ ఆధ్వర్యంలో 108, 102 సర్వీస్ అవేర్నెస్ డెమో ప్రోగ్రాం

**మహాదేవపూర్ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):**



మహాదేవపూర్ మండలంలోని, అంబటిపల్లి పి. హెచ్. సి. లో ఆశ ఏ నేమ్స్ మీటింగ్స్ ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పడినటువంటి 108 నియానటల్ అంబులెన్స్ ని అప్పుడే పుట్టినటువంటి పిల్లల నుండి మూడు సంవత్సరాల వరకి ఏ విధంగా ఉపయోగించుకోవాలో దానిలో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా 108 సర్వీస్, 102 సర్వీస్ కూడా అదేవిధంగా ఏఫ్. హెచ్.ఎస్. (పార్థివ వాహనం) సర్వీస్ కూడా ఉపయోగించుకోవాలని అవేర్నెస్ డెమో ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ తిరుపతి, పైలట్ ఓదేలు మరియు ఆశాస్ ఎన్ నేమ్స్ మెడికల్ ఆఫీసర్స్, రామారావు, సూపర్వైజర్ నిర్మల పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ రాజనీతిజ్ఞుడు - పీవీ

### మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్



**హైదరాబాద్ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):** భారత ప్రభుత్వం పీవీ నరసింహారావు కు భారతరత్న ప్రకటించడం పట్ల మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పీవీ బహుభాషా కోవిదుడని, గొప్ప పరిపాలన దక్షుడని శాసనసభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా ప్రధానమంత్రిగా ఎన్నో పదవులను నిర్వహించాలని పదవులకు వన్నె తెచ్చారని, మచ్చలేని జీవితాన్ని గడిపారని ప్రశంసించారు. నాడు మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్లపాటు నడిపి తన రాజకీయ చాణక్యత ప్రదర్శించారన్నారు. నాడు అప్పుల ఊబిలో కూరుకుపోయిన భారతదేశాన్ని తన ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధి విషయంలో పరుగులు పెట్టించారని, నాడు పీవీ తీసుకున్న నిర్ణయాల వల్లనే నేడు అభివృద్ధి సాధ్యం అవుతోందని గుర్తు చేసుకున్నారు. పీవీ తీసుకున్న నిర్ణయాల ఫలితంగా నేడు భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి విషయంలో దూసుకు పోతోందని, సరళీకృత ఆర్థిక విధానాలు ప్రవేశ పెట్టడం ద్వారా పారిశ్రామిక రంగంలో ఎన్నో పెట్టుబడులు వచ్చాయని, తద్వారా కోట్లాదిమందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని అన్నారు. పివి లేని ఆధునిక భారతదేశాన్ని మనం ఊహించుకోలేమని పేర్కొన్నారు. ఇది మొత్తం ప్రపంచమే గర్వించదగ్గ నేత అని కొనియాడారు.

## పల్లా సాకారంతో గిరిజన తండాలకు బీటీ రోడ్డులు

**వేలేరు ఫిబ్రవరి 09 (ప్రజామంటలు)**



వేలేరు మండల కేంద్రంలోని కమ్మర్ పేట్ ఎంపిటిసి పరిధిలో ఉన్న గిరిజన 5 గ్రామ పంచాయితీలకు రోడ్డు సౌకర్యం సరిగా లేదని కమ్మర్ పేట్ గ్రామ ఎంపిటిసి మరియు మండల వైస్ ఎంపీపీ సంపత్ వేలేరు మండలం అభివృద్ధి దాత నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అప్పుడున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర్నుంచి తక్షణమే ఐ.టీ.డీ.ఏ. నిధుల నుంచి 12 కోట్ల 80 వేల రూపాయలు 29-7-2023 సంవత్సరంలో మంజూరు చేపించారు ముస్లిం గొర్లగడ్డ నుంచి కమ్మర్ పేట్ తాండవరకు 96 లక్షలు వేలేర్ నుంచి వేపులగడ్డ తాండ వరకు ఒక కోటి 84 లక్షలు గొల్ల కృష్ణం పల్లి నుంచి లక్ష్మీ తండ వరకు 2 కోట్ల 56 లక్షలు కొత్తకొండ నుంచి చింతల తండా వరకు రెండు కోట్ల 72 లక్షలు పీచర సమ్మక్క సారక్క నుంచి లోక్యతండ వరకు 2 కోట్లు వేలేర్ మండల ఆఫీస్ నుంచి బంగ్లా పల్లె వరకు 2 కోట్లు మంజూరు చేపించిన అభివృద్ధి దాత కు ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు ధర్మసాగర్ మండలం సాయిపేట్ ఎక్స్ రోడ్డు నుంచి వేలేరు మండలం వరకు 40 కోట్లతో బీటీ డబల్ రోడ్డు వేయించారు. మండలానికి 104 కోట్లతో సాగునీరు తీసుకొచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మండల ప్రజలు మరియు రైతులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## బాధితుని కుటుంబాన్ని పరామర్శించిన తంగళ్ళపల్లి రమేష్

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం లో ఇటీవలే మరణించిన బొల్లారపు పోచయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కిలోల బియ్యం అందజేసిన తంగళ్ళపల్లి రమేష్ ఈ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ప్రతీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబాల స్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్తూరి రత్నాకర్, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, కేశవాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర భీమ్ రాజ్, ఉప అధ్యక్షులు పోలు అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చల్ల బుచ్చి రెడ్డి, ప్రచార కమిటీ పోలు కుమార్, కార్యకర్తలు మేకల ఖుషి, శ్రీనివాస్ యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హరిహరాలయంలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి



### రూ. 54.024 నిధులు మంజూరు

**జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):**

పట్టణంలోని హరిహరాలయ దేవాలయం 2022 - 2023 ఆర్థిక సంవత్సరం రోజున సీతారామ కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన అర్థిక సహాయం కోసం మున్సిపల్ వారు టెండర్ పెట్టడం జరిగిందని వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ 66 వేలు రావడం జరిగిందని, జీఎస్టీ లో 18 శాతం పోవడం జరిగిందని, మిగతా రూపాయలు 54,024 వేల రూపాయలను, 35వ వార్డు కౌన్సిలర్ హనుమల్ల జయశ్రీ రఘు శుక్రవారం రాత్రి 7 గంటలకు బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు తిగుళ్ల సభాపతి సూర్య నారాయణ శర్మ, బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మోతే ఉమాపతి శర్మ ప్రతినిధులకు 54,024 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ హనుమల్ల జయశ్రీ రఘు లకు బ్రాహ్మణోత్త్వములు ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర గణపతి శర్మ, నేరెళ్ల శ్రీనివాస చారి, మోతె రాజగోపాలరావు, సిరిసిల్ల భాస్కర్ శర్మ, సముద్రాల వేణుగోపాల్, సిరిసిల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ దీటుగా కౌంటర్

### పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంకా అధికారంలో ఉన్నాం అనే భ్రమలో ఉన్నాడు.

### 10 ఏళ్ళ అధికారంలో ఉన్నా ఆర్టీసీకి ఏమి చేయలేదు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు, కాశిరెడ్డి ఆదిరెడ్డి):** అసెంబ్లీలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి, పొన్నం ప్రభాకర్ పలు అంశాలపై దీటైన కౌంటర్ ఇచ్చాడు. తెలంగాణ ఉద్యమం కోసం 60 రోజులు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసినపుడు ఆత్మహత్యలు చేసుకుంటే ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 15 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. 535 కోట్ల విలువ గల బస్ ఫెయిర్ ని ప్రభుత్వం చెల్లించిందని అన్నారు.

### ఆటో డ్రైవర్లని మీరే ప్రేరేపిస్తున్నారు.

ఆటో డ్రైవర్లకు నెలకి 15000 ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారు. మీ హయంలో ఎందుకు ఇయ్యలేదని ప్రశ్నించారు. ఆటో పన్ను రద్దు చేస్తున్నామని, చలాన్ ల పేరుతో వేల రూపాయలు వసులు చేశారన్నారు. సభను తప్పుదోవ పట్టించే విధంగా 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారు. వారిని మీరే ప్రేరేపిస్తున్నారని, బస్సులు ప్రయాణికుల దగ్గరకు వెళ్లడం లేదు.. ప్రయాణికులే బస్సుల దగ్గరకు ఆటోలలో ద్వారా వస్తున్నారని అన్నారు.

### మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని మీరు వ్యతిరేకిస్తున్నారా?

అక్క చెల్లెలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే మీకు ఎందుకు ఈర్ష్య? మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని మీరు వ్యతిరేకిస్తున్నారా? అని ప్రశ్నించారు. గతంలో మీరు ఎపుడైనా ఆటోల్లో ప్రయాణం చేసారా... ఈ రోజు పెద్ద పెద్ద దొరలు ఆటో ల్లో వస్తున్నారు. అహంకార ఫ్యూడల్ గా ఆటోల్లో ప్రయాణం చేస్తున్నారు. ఆటో కార్మికులు జీవానోపాధి కోసం నడుపుకుంటే ఈ ఫ్యూడల్స్ ఆటోల్లో వచ్చి ఆటో కార్మికులను అవమానపరుస్తున్నారు. ఆర్టీసీ ని ప్రక్షాళన చేస్తున్నాం. గతంలో ముఖ్య మంత్రి బంధువు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా రిటైర్డ్ అయిన తరవాత కూడా 4 సంవత్సరాలు ఎండిగా ఉన్నారని అన్నారు. మా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఆటో కార్మికులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. మీరు పీఆర్సి ఇయ్యాలే. 2013 లో బాండ్స్ ఇంకా ఇయ్యలేదు. పెండింగ్ లో ఉన్న బాండ్స్ క్లియర్ చేసే ప్రయత్నం చేస్తున్నామని, ఆర్టీసీలో సంస్కరణలు తీసుకు వస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఆస్తులను అడ్డగోలుగా ఆక్రమించుకున్నారు. ఆర్టీసీ ఆస్తులను వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కంప్లెక్స్ లు కట్టుకున్నారని, ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇంకా ఇంకా ఆర్టీసీకి బకాయిలు ఉన్నారని అన్నారు. గత 10 ఏళ్ళుగా ఆర్టీసీ గురించి ఆలోచించనోళ్లు ఆర్టీసీని నిర్వీర్యం చేశారని అన్నారు. ఆర్టీసీలో నూతన సంస్కరణలు, విప్లవంతో కొత్త బస్సులు వస్తున్నాయని అన్నారు.

prajamantalau daily pages (10-02-24)D_times of varha main (13-2).qxd 2/10/2024 1:12 AM Page 6



# బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరము

- స్కూల్ పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకూడదు
- స్నేహిత కార్యక్రమంలో సిడిపిఓ సబిత

చిగురుమామిడి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్నేహిత కార్యక్రమం ఇందుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిడిపిఓ పాల్గొని బాల బాలికలు యుక్త వయస్సులో మార్పుల వలన తెలిసి తెలియక ఎక్కువ ప్రేమకు ఎక్కువ ఆకర్షితులు అవుతున్నారు, అలా కాకూడదు అని అన్నారు, సినిమాలలో, సీరియల్ లలో చూపించే ప్రేమ చిత్రాలు ప్రేమ వరకే చూపిస్తారు, పెళ్ళి తరువాత వచ్చే కష్టాలను చూపించరు అని తెలిపారు, చరవాణి ద్వారా కూడా కొందరు పిల్లలు ఎక్కువగా చెడు మార్గంలో పోతున్నారు, చరవాణి వాడే సమయంలో వచ్చే వివిధ అశ్లీల ప్రకటనల ద్వారా ఆకర్షితులు అయి అలాంటివి ఎక్కువగా చూస్తున్నారు, దాని ద్వారా మోసపోతున్నారు, చరవాణికి, సోషల్ మీడియా వివిధ సామాజికలకు పెట్టుకునే పాస్ వర్డ్ ల గురించి కూడా వివరించారు, వాట్సాప్, ఫేస్ బుక్ లో అమ్మాయిలు ఫొటోస్ ఎక్కువ పెట్టవద్దు అని అన్నారు, వివిధ యాప్ ల ద్వారా మోసపోయే అవకాశం ఉంది అని అన్నారు. పోషకాహారం ప్రాముఖ్యత గురించి మైనర్ బైక్ రైడింగ్ అనర్థాలు తరువాత ఆడపిల్లల పై జరుగుతున్న లైంగిక నేరాల గురించి, లైంగిక నేరాల నిరోధక చట్టం 2012 గురించి,బాల్య వివాహాలు, బాల్య వివాహ చట్టం 2006 గురించి వివరించారు. దీనిలో భాగంగా బాల బాలికలకు 1) సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, 2) విద్య యొక్క ప్రాముఖ్యత, 3) ఇంటర్నెట్ వినియోగము, 4) సెల్ఫ్ ప్రొటెక్షన్ అండ్ చైల్డ్ హెల్ప్ లైన్, 5) పిల్లలలో డ్రగ్ వినియోగ నివారణ మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధురి కార్యదర్శి వెంకటరమణారెడ్డి ఏఎన్ఎం కవిత ఏఈఓ సతీష్ సిఏ లావణ్య ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రి వద్ద అన్నదానాలు వద్దు.. మరో చోట పెట్టుకోండి

- బెగ్గర్స్ అడ్డగా మారిన గాంధీ ఏరియా
- నిత్యం ప్రమాదాలు, శానిటేషన్ తదితర సమస్యలు
- వేన్.జీ.వో. లకు పోలీసుల కౌన్సిలింగ్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):



గాంధీ ఆసుపత్రి వద్ద డైలీ అన్నదానాలు నిర్వహిస్తున్న ఎన్జీవో సంస్థలకు చిలకలగూడ పోలీసులు శుక్రవారం పలు అంశాలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ పి కిషోర్ ఈసందర్భంగా ఎన్జీవోలతో మాట్లాడుతూ... అన్నదానాలు చేయడం మంచిదేనని, కానీ గాంధీ ఆసుపత్రి వద్ద అవసరం లేదన్నారు. ఆసుపత్రి లోపల పేషంట్లకు, వారి అటెండెంట్ లకు ప్రతి రోజు మూడు పూటలు ప్రభుత్వమే ఉచితంగా ఫుడ్ ఇస్తుందన్నారు. ఇక్కడ నిర్వహించే అన్నదానాలతో ఆసుపత్రికి వచ్చే ఎవరికి కూడ ఉపయోగం ఉండటం లేదన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన వందల మంది బెగ్గర్స్ నెలలు తరబడి ఇక్కడే గాంధీ ఆసుపత్రి, గాంధీ మెట్రో ఏరియాలో ఉంటున్నారని, దాంతో స్థానికంగా శాంతి భద్రతలు, రోడ్డు ప్రమాదాలు, శానిటేషన్, ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. తాజాగా మూడు రోజుల క్రితం ఓ బెగ్గర్ రోడ్డు పక్కన పడుకోగా, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తల పగిలి చనిపోయిందన్నారు. ఇలాంటి ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నాయన్నారు. అలాగే తిన్న తర్వాత ఫుడ్ వేస్టును, ప్లేట్లను రోడ్ల పక్కన వేస్తుండటంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఇక్కడే తిష్ట వేసుక్కోని కూర్చున్న కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ఇక నుంచి గాంధీ వద్ద కాకుండా మరోచోట అన్నదానాలు నిర్వహించుకోమని ఎన్.జీ.వో సంస్థలకు పోలీసులు సూచించారు.

## ఫిబ్రవరి 2024 మాసము మున్సిపల్ సర్వసభ్య సమావేశం

# పట్టణ అభివృద్ధి పై చర్చ

జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):



పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన ఫిబ్రవరి -2024 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశములో చైర్మన్ మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణములో గతములో కంటే చాల అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ, జగిత్యాల పట్టణములో రాబోయే సీతారాముల కళ్యాణం నిమిత్తము రూ. 10.80 లక్షలు, శివరాత్రి నిమిత్తము రూ. 11.40 లక్షలు, శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు నిమిత్తము రూ. 4.49 లక్షలు మరియు రంజాన్ నిమిత్తము రూ. 13.70 లక్షలు కేటాయించడము జరిగినది. అలాగే వేసవి కాలము దృష్ట్యా నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి బోర్ రిపేర్లు మరియు నీటి సరఫరా మరమ్మతులు నిమిత్తము రూ. 6.00 లక్షలు కేటాయించడము జరిగినది. పట్టణములోని అన్ని వార్డులలో వాటర్ లీకేజు లు కనిపెట్టి అట్టి వాటిని వెనువెంటనే అరికట్టుటకు అధికారులను ఆదేశించడము జరిగినది. ఇట్టి సమావేశములో (16) అజెండా అంశములు ప్రవేశ పెట్టగా కౌన్సిల్ ఆమోదము తెలిపినది. పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించడము జరిగినది. ఇట్టి సమావేశములో గౌరవ కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్ పి. అనిల్ బాబు, మునిసిపల్ ఇంజనీర్ ఆర్.యాదగిరి, టి.పి.ఓ. శ్రీనివాస్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్ తేజ, అనిల్, జె.ఏ.ఓ. గణేష్, మునిసిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి స్కీమ్ డాక్యుమెంట్స్‌ను పరిశీలించిన కార్పొరేటర్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 09 ( ప్రజామంటలు):



బౌద్ధనగర్ డివిజన్ స్థానిక జీ.హెచ్.యం.సి వార్డు ఆఫీస్, బల్వాడి స్కూల్ అంబర్ నగర్, లలిత నగర్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం గృహజ్యోతి స్కీమ్ డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెల్లరేషన్ కార్డ్ లు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు అలాగే ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆధార్ కార్డ్, కరెంట్ బిల్, తెలుపురంగు రేషన్ కార్డు, అభయ హస్తం అప్లికేషన్ రశీదు జిరాక్స్ కాపీలను సమర్పించాలని కోరారు.

# రక్తదానం సామాజిక బాధ్యతగా భావించాలి

**జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష**

జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):



రక్తదానం సామాజిక బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతోపాటు తరగతి గదిలో క్రమశిక్షణ, వారి అభ్యున్నతికి సహకరించేది ఉపాధ్యాయులేనని అన్నారు. రోజు రోజుకు మారుతున్న ఆధునిక పరిస్థితుల్లో యువతను విద్యార్థులను పెడత్రోవ పట్టించే మాదకద్రవ్యాల నివారణలో ఉపాధ్యాయుల పాత్ర ప్రధానంగా ఉంటుందని, ఇందుకు జిల్లా యంత్రాంగంతో సహకరించాలని అన్నారు. దీనికి సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వివరించారు. ఉపాధ్యాయ వర్గాలు తరగతి గదుల్లో విద్యను బోధించడంతో పాటు గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల నివారణలో పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. సామాజిక బాధ్యతగా రక్తదానం కార్యక్రమం నిర్వహించడంపట్ల పిఆర్టీయు నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఆనందరావు, సంఘ సభ్యులను, రక్తదానం చేసిన ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, రోటరీ క్లబ్ ప్రతినిధులు టివి సూర్యం, ఎన్. రాజు, పిఆర్టియు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనంద్ రావు, సంఘ నాయకులు జాలి మహేందర్ రెడ్డి, సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వందనం వందనం నవభారత నిర్మాత

తెలంగాణలో పుట్టాడు, దేశాన్ని ఏలాడు
విద్యార్థిగా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడు
సాహిత్య సేద్యం చేసిన సాహితీవేత్త అతడు
బహు భాషలు నేర్చాడు
ప్రతి భాషలోను భారత ఆత్మఘోష వెలిబుచ్చాడు
ముఖ్యమంత్రి అయ్యాడు..భూ సంస్కరణలు తెచ్చాడు
రాజకీయ సంక్షోభంలో ప్రధాని అయ్యాడు
మైనారిటీ ప్రభుత్వాన్ని మెజారిటీగా నడిపాడు
యాచించే చేయి స్థాయికి వచ్చిన దేశాన్ని శాసించే స్థాయికి తీసుకొచ్చాడు
పరిపాలనా దక్షత కలిగిన నవయుగపు చాణక్యుడు
అతడు గడప లోపల ప్రతిపక్షాలు..గడప దాటితే అందరం ఏకపక్షమని
విపక్ష నేతను కీలక సమావేశానికి పంపిన రాజనీతిజ్ఞుడు
అతడు అన్నస్త్రం కోసం ఆలోచనలు చేసిన ధీరుడు
అతడు నేటి భారత ఆర్థిక పరిస్థితికి మూల పురుషుడు
అతడు ఆర్థిక సంస్కరణల పితామహుడు
అతడు నవభారత నిర్మాత.. అతడు భారత దేశ చరిత
అతడు విశ్వవిఖ్యాత.. అతడు భారతరత్నం
అతడు అతడే
అతడే మన పాములపర్తి వెంకట నరసింహారావు

కాశ్యప్ కలం (వేముగంటి వినీత్ కాశ్యప్)

# పివికి భారతరత్న ప్రకటించడంపై అంబరాన్ని అంటిన సంబరాలు

భీమదేవరపల్లి ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):



మండలంలోని మాజీ ప్రధాని పివి నరసింహారావు స్వగ్రామం వంగరలో పివికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల గ్రామస్తులు, పివి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. పివి ఇంటి ఆవరణలో టపాసులు కాల్చారు. పివి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావును ఆలస్యంగానైనా గుర్తించి భారతరత్న ఇచ్చినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పివి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో పోరాటాలు, ధర్నాలు, విజ్ఞప్తుల తరువాత ఈ గౌరవం దక్కిందని వెల్లడించారు. బహుభాషా కోవిదుడు, మైనారిటీ ప్రభుత్వ పరిపాలనలో కూడా విజయవంతంగా 5 సం.లు పరిపాలించిన వ్యక్తిగా పివిని కొనియాడారు. ఎన్నో భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు చేసిన ఘనత పివికే సొంతమని గుర్తు చేశారు. భారతరత్న అవార్డుతో పాటు అందరూ ప్రధాన మంత్రులను గౌరవించినట్లుగానే పీవీ నరసింహారావును కూడా గౌరవించి ఢిల్లీలో పివి సమాధితో కూడిన పీవీ ఘాటును నిర్మించాలని గ్రామస్తులు కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో పీవీ జిల్లాను ప్రకటించాలని, పివి నరసింహారావు పేరుపై యూనివర్సిటీని కూడా ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జగిత్యాల జిల్లాలో 16 మంది ఎస్సైల బదిలీలు

**ఉత్తర్వులు జారీచేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):

జిల్లాలో పనిచేస్తున్న 16 మంది ఎస్స వివిధ పోలీస్ స్టేషన్ లకు బదిలీ చేస్తూ జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుగ్గారంలోఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్. సందీప్ కొడిమ్యలకు, ఇక్కడ పనిచేస్తున్న వెంకట్రావు జగిత్యాల డిసిఆర్ బి కి, జగిత్యాల డిఎస్ బిఏ అనిల్ వెల్గటూర్ కు వెల్గటూర్ ఎస్సై కె. శ్వేత కోరుట్ల ఎస్సై2 గా ఇక్కడ ఉన్న ఇంద్రసేనారెడ్డి జగిత్యాల టౌన్ ఎస్సై -2 గా బదిలీ అయ్యారు. ధర్మపురి ఎస్సై 2 రామకృష్ణ పెగడపల్లికి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న చిర్ర సతీష్ గొల్లపల్లి కి,గొల్లపల్లిఎస్సై నరేష్ కుమార్ జగిత్యాల సి సి ఎస్ కు, జగిత్యాల డి ఎస్బి లో పనిచేస్తున్న శ్రీధర్ రెడ్డి బుగ్గారం కు, కథలాపూర్ ఎస్సై పి. కిరణ్ కుమార్ మల్లాపూర్ కు ఇక్కడ పనిచేస్తున్న నవీన్ కుమార్ కథలాపూర్ కు బదిలీ అయ్యారు. జగిత్యాల టౌన్ ఎస్సై అబ్దుల్ రహీం మల్యాల ఎస్సై 1, ఇక్కడ పనిచేస్తున్న తీగెల అశోక్, డిఎస్బి జగిత్యాలకు, ధర్మపురిలో పనిచేస్తున్న ఎస్సై పి. దత్తాద్రి జగిత్యాల టౌన్ 1గా, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ రెంజల్ ఎస్సై ఉదయ్ కుమార్ ధర్మపురి ఎస్సై 1 గా, నిర్మల్ జిల్లా మామడ ఎస్సై శ్రీకాంత్ డిఎస్బి జగిత్యాలకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవలి కాలంలో జిల్లాలో ఇంతపెద్ద మొత్తంలో ఎస్సైల బదిలీలు కావడం చర్చనీయాంశంగా మారింది.

# ప్రత్యేక పరిశుభ్రత మురికి నీరు కాలువలు పరిశీలిస్తున్న కార్యదర్శి రాకేష్

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):

మండల పరిధిలోని వర్ష కొండ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం భాగంగా ఇంటింటికి పర్యటించి మురుగునీటి డ్రైనేజీ కాలువలు దగ్గర నీటి నిల్వల ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాకేష్, ఎంపీటీసీ కొనుకంటి చిన్న వెంకటి అంగన్వాడి టీచర్స్ డీలర్ నర్సయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది రవి, వివో ఏ లు. ఆరోగ్యశాఖ ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.



prajamantalu daily pages (10-02-24)D_times of varha main (13-2).qxd 2/10/2024 1:12 AM Page 7



# పాదయాత్రగా అయోధ్యకు వెళ్ళివచ్చిన యువకులు నేడు ముదిరాజ్ భవన్ లో సన్మానం



**సికింద్రాబాద్ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):**

పాదయాత్రగా అయోధ్య శ్రీరామమందిరం కు వెళ్ళి వచ్చిన పలువురు యువకులకు ఈనెల 10 శనివారం బోయిగూడ లోని రాష్ట్ర ముదిరాజ్ భవన్ లో సన్మానించనున్నట్లు ముదిరాజ్ మహాసభ నాయకులు మోర సుదర్శన్ ముదిరాజ్, గోవింద రాములు, డి. సదానందం, పొట్లకాయల వెంకటేశ్వర్లు లు తెలిపారు. 500 ఏండ్ల నుంచి కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష అయినటువంటి అయోధ్యలో శ్రీరామాలయాన్ని పునరుద్ధరించిన ప్రధాని మోదీ కి భారతీయులంతా రుణపడి ఉంటారన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**రాయికల్ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):**



రాయికల్ మండలంలోని ధర్మాజీ పేట గ్రామంలో గల రెండు నిరుపేద కుటుంబాలకు కడకుంట్ల జగదీశ్వర్ తన జన్మదిన వేడుకల సందర్భంగా బియ్యం, కూరగాయలు, నూనె పప్పు తదితర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం సంతృప్తిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, చింతకుంట సాయికుమార్, మారంపెల్లి హరీష్, ఇమ్మడి విజయ్, సయ్యద్ రసూల్, కళ్లెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ధర్మసాగర్ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన డి. విశ్వేశ్వర్

## సైలెంట్‌గా సినిమా చేసేస్తున్న అనుష్క



టాలీవుడ్ అగ్ర కథానాయిక, మహిళా ప్రాధాన్యం ఉన్న పాత్రలకు కేరాఫ్ స్వీటీ అనుష్క ఈ మధ్య సినిమాల్లో నెమ్మదించింది. కథల ఎంపికలో ఎప్పుడు ఆచితూచి అడుగులేస్తుంది. ఏ పాత్ర పడితే అది చేయకుండా వచ్చిన అవకాశాల్లో తనకు ఏది నప్పుతుందో చూసుకుని మాత్రమే సినిమాలు అంగీకరిస్తుంది. గత ఏడాది 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది. ఆ తర్వాత తన తాజా చిత్రంపై ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అయితే ఆమె తెలుగులో ఇప్పటికే ఓ చిత్రాన్ని సైలెంట్‌గా పట్టాలెక్కించినట్లు తెలిసింది. ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్నట్లు, యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రిష్ శైలికి తగ్గట్టు ఓ బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఛాలెంజింగ్ పాత్రను అనుష్క పోషిస్తుందని ప్రచారం జరుగుతోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాని త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అనుష్క మలయాళంలో 'కథనార్' అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో ఆమె నటిస్తున్న తొలి చిత్రమిది. క్రిష్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో 'హరిహర వీర మల్లు' చిత్రంతో బిజీ గా ఉన్నారు. ప్రస్తుతం పవన్ రాజకీయాలతో బిజీగా ఉండటంతో ఆ చిత్రం డిలే అవుతోంది. ఈ గాప్ లో క్రిష్ ఓ చిత్రం చేయాలనే భావనతో అనుష్కతో సినిమా చేస్తున్నట్లు తెలిసింది

## 'ఐ హేట్ లవ్'. 'నేనూ ప్రేమలో పడ్డాను'

### 16న విడుదలకు సిద్ధం

సుబ్బు, శ్రీవల్లి, కిట్టయ్య ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'ఐ హేట్ లవ్'. 'నేనూ ప్రేమలో పడ్డాను' అనేది ఉపశీర్షిక. వెంకటేష్. వి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని డాక్టర్ బాల రావి నిర్మించారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను 'గుడుంబా శంకర్' చిత్ర దర్శకుడు వీరశంకర్ చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఇదే కార్యక్రమంలో చిత్ర విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఫిబ్రవరి 16న ఈ చిత్రం థియేటర్లో విడుదల కానుంది.ట్రైలర్ విడుదల చేసిన అనంతరం డైరెక్టర్ వీర శంకర్ మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా బాగుంది. సహజత్వంగా చాలా బాగా చిత్రీకరించారని, అన్నివర్గాల వారికి ఈ చిత్రం నచ్చుతుందని అన్నారు. ప్రేక్షకులు మంచి చిత్రాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఫిబ్రవరి 16న వస్తున్న ఈ సినిమాని కూడా ప్రేక్షకులు మంచి సక్సెస్ చేస్తారని కోరుతూ.. చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. నిర్మాత డాక్టర్ బాల రావి మాట్లాడుతూ.. కథ పరంగా ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా తెరకెక్కించాము. గోదావరి ఒడ్డున కూర్చుంటే ఎంత ప్రశాంతంగా ఉంటుందో.. మా సినిమా అంత ప్రశాంతంగా ఆస్వాదించవచ్చని తెలిపారు. కో- ప్రొడ్యూసర్ పాలగుమ్మి వెంకట కృష్ణ మాట్లాడుతూ మంచి చిత్రాలను ఎప్పుడూ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఈ చిత్రం తీశామన్నారు. చిత్ర దర్శకుడు వెంకటేష్. వి మాట్లాడుతూ.. గోదావరి జిల్లా యాసతో పూర్తిగా కోనసీమ పరిసరప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ చేయడం జరిగింది. ఇది యూత్‌ని బాగా ఆకట్టుకునే సందేశాత్మక చిత్రం. పెద్దపల్లి రోహిత్ సంగీతాన్ని అందించారు. పాటలకి మంచి స్పందన వచ్చింది, మా సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. అంగర శివ సాయి గౌడ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న ఈ సినిమా తెలుగు రాష్టాల్లో ఏస్‌కెయల్‌ఎమ్ మోషన్ పిక్చర్స్ డిస్టిబ్యూషన్ ద్వారా విడుదలకానుంది.

# పాత సర్వే ప్రకారం హైవే రోడ్డును నిర్మించండి

### భూములు కోల్పోతున్న బాధితుల ఆందోళన

### న్యాయం చేస్తామన్న ఆర్డీవో రాజేశ్వర్



**కోరుట్ల ఫిబ్రవరి 09 (ప్రజామంటలు):**

పాత సర్వే ప్రకారం హైవే రోడ్డును నిర్మించండి అని భూములు కోల్పోతున్న బాధితులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే... నిజామాబాదు నుండి జగదల్పూర్ వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న నేషనల్ హైవే బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుచున్నవి. అందులో భాగంగా కోరుట్ల పట్టణంలో గత కొన్ని రోజుల నుండి నేషనల్ హైవే సర్వే అధికారులు రోడ్డు వెళ్లే ప్రాంతంలో సర్వే చేస్తున్నారు. తాజాగా గత మూడు రోజుల క్రితం కోరుట్ల పట్టణంలోని బొమ్మన రోడ్డు ప్రాంతంలో సర్వే చేశారు. గతంలో చేసిన సర్వేలో వేరే భూముల నుండి నేషనల్ హైవే వెళుతుండదని, కానీ ప్రస్తుతం ఆ విధంగా కాకుండా తమ భూములనుండి నేషనల్ హైవే వెళుతున్నట్లు సర్వే చేస్తున్నారని భూములు కోల్పోతున్న బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం సర్వే చేస్తున్న అధికారులను భూములు కోల్పోతున్న వారు అడ్డగించి సర్వేను నిలుపుదల చేశారు. గురువారం కోరుట్ల ఆర్డిఓ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం భూములు కోల్పోతున్నవారు వారి భూముల వద్దకు వెళ్లి ఆర్డిఓ వచ్చి న్యాయం చేయాలని కోరగా, కోరుట్ల ఆర్డిఓ రాజేశ్వర్ ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. తమరి సమస్యను ఉన్నంత అధికారులకు నివేదిక అందించి న్యాయం జరిగేలా చేస్తానని ఆర్డిఓ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పసుల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తమ తాతలు సంపాదించిన ఆస్తి అని , భూములు కోల్పోతే దిక్కులేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం గతంలో చేసిన సర్వే విధంగా హైవే బైపాస్ రోడ్డును నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ,రాష్ట్ర ముఖ్యమంత్రి నీ కలుస్తామన్నారు. గే లే శ్రీనివాస్, అల్లే నరేందర్, పసుల రాంగోపాల్, చంటి చంద్రబాబు, పసుల హరీష్, చంటి శ్రీనివాస్, ఆ ప్రాంత రైతులు తదితరులు ఉన్నారు.

# అందరూ సీపీఆర్ నేర్చుకొని ఉండాలి

### అత్యవసర పరిస్థితుల్లో ఒక డాక్టర్ గా మేలు చేసినవారవుతారు

### గాంధీలో రెండు రోజుల సీపీఆర్ అవేర్నెస్ ప్రొగ్రాం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు)**

అత్యవరసర పరిస్థితుల్లో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెస్యూటేషన్) చేయడం ఎలాగో నేర్చుకొని ఉంటే మనం ప్రతి ఒక్కరు డాక్టర్ లాగా ఎదుటి వారి ప్రాణాలను కాపాడవచ్చని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రమేశ్ రెడ్డి, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.ఎం.రాజారావు లు అన్నారు. గాంధీ ఆసుపత్రి ఆవరణలోని గాంధీ అలుమ్ని అసోసియేషన్ ఆడిటోరియంలో శుక్రవారం గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్ని అసోసియేషన్ , గ్లోబల్ అలయెన్స్ , జనహిత సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల సీపీఆర్ ట్రైనింగ్ క్యాంపును వారు ప్రారంభించారు. బేసిక్ లైఫ్ సపోర్ట్ అని పిలిచే సీపీఆర్ విధానాన్ని ఉపయోగించి, మన ఎదురుగా ఎవరైన గుండెపోటు (కార్డియక్ అరెస్ట్ ) కు గురైతే వెంటనే బాధితుడిని ఆసుపత్రికి తీసుకొని వెళ్ళేకన్నా ముందుగా సీపీఆర్ చేయాలన్నారు. బాధితుడి ఛాతిపై రెండు చేతులు గట్టిగా భిగించి 120 సార్లు, 5 సెంటీ మీటర్లు లోపుగా ఆగకుండా నొక్కాలన్నారు. దీనివలన ఆగిన గుండె తిరిగి కొట్టుకోవడం, మెదడుకు ఆక్సిజన్ అందడం జరుగుతుందన్నారు. దీంతో బాధితుడికి ప్రాణ గండం తప్పుతుందన్నారు.అమెరికా లాంటి ఫారిన్ కంట్రీలల్లో 60 శాతం మందికి సీపీఆర్ గురించి పూర్తి అవేర్నెస్ ఉందన్నారు. మన దేశంలో ప్రతి ఒక్క పౌరుడు సీపీఆర్ పై అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మొదటి రోజున 2 వేల మంది పోలీసులు, నర్సింగ్ స్టూడెంట్స్, ఎన్.సీ.సీ కేడేట్స్, జనహిత సేవా ట్రస్ట్ వాలంటీర్లకు సీపీఆర్ పై ట్రైనింగ్ ఇచ్చారు. గత 25 ఏండ్లుగా తాము వైద్యులు, వైద్య విద్యార్థులు , నర్సులకు సీపీఆర్ పై ఉచిత శిక్షణ ఇస్తున్నామని అలుమ్ని ప్రెసిడెంట్ డాక్టర్ జీఆర్. లింగమూర్తి తెలిపారు. కార్యక్రమంలో అమెరికా నుంచి వచ్చిన డాక్టర్లు రాజశేఖర్ కొల్లిపర, డా.రవీందర్ సురకంటి, డా.వేమూరి మూర్తి, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రతినిధి డెన్నిస్ మెకాలే ( చికాగో), డా. మహేశ్వర్ రెడ్డి, అలుమ్ని అధ్యక్షుడు డా. జీ.ఆర్. లింగమూర్తి, సెక్రటరీ ఏఆర్. వెంకటరత్నం, డా. ప్రతాప్ రెడ్డి, డా. నాగార్జున చక్రవర్తి, సభ్యులు డా. సన్నీ డెవిస్, జనహిత సేవా ట్రస్ట్ వాలంటీర్లు పాల్గొన్నారు.





## గజిబిజి గందరగోళంగా ఈగిల్



రవితేజ కథానాయకుడిగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా 'ఈగల్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా కూడా పెద్ద బడ్జెట్ మూవీ అవుతుంది. ఇందులో అనుపమ పరమేశ్వరన్ ఒక ముఖ్యపాత్రలో కనిపించగా, కావ్య థాపర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా ప్రచార చిత్రాలు ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఢిల్లీలోని ఒక జాతీయ వార్తాపత్రికలో పనిచేసే జర్నలిస్ట్ నళిని రావు (అనుపమ పరమేశ్వరన్) అనుకోకుండా ఒక చేనేత వస్త్రాన్ని చూస్తుంది, ఆసక్తిగా అది ఎక్కడనుండి వచ్చింది, అది తయారు చేసే వ్యక్తి గురించి ఆరా తీసి ఒక చిన్న వార్తగా పత్రికలో రాస్తుంది. ఆ వార్త చూసిన ఇంటిలిజెన్స్, రా డిపార్టుమెంట్స్ రంగంలోకి దిగి ఆ పేపర్ ఒకరోజు ప్రింట్ అవకుండా అడ్డుకొని, ఆ వార్త ఎలా వచ్చింది, ఎవరు రాసారు అని ఆరా తీస్తారు. పత్రిక యాజమాన్యం ఆ వార్త రాసిన నళినిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. అప్పుడు నళినికి ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలన్న ఆసక్తి పెరిగి మదనపల్లి వచ్చి అక్కడ తన పరిశోధన ప్రారంభిస్తుంది. అక్కడ వున్న పోలీసు అధికారి చెంగల్ రెడ్డి (మిర్చి కిరణ్), ఎంఎల్‌ఏ (అజయ్ ఘోష్) అతని పిఏ (శ్రీనివాస్ రెడ్డి) వీళ్లందరినీ అడిగితే అతని పేరు సహదేవ్ వర్మ (రవి తేజ) అని తెలుస్తుంది. అతను అక్కడ పత్తిని పండించి చేనేత కార్మికులకు అండగా వున్నాడు అని తెలుస్తోంది. అతని గురించి చాలా లోతుగా పరిశోధన మొదలుపెట్టిన నళినికి సహదేవ్ వర్మ గురించి అనేక ఆసక్తికరమైన అంశాలు తెలుస్తాయి. భారతదేశంతో పాటు విదేశీ ప్రభుత్వాలు కూడా ఈ సహదేవ్ వర్మ గురించి వెదుకుతున్నారని, ఎక్కడో యూరప్‌లో మారణాయుధాలు ఈగల్ పేరుపై దొంగతనంగా సప్లై చేసే అతను.. ఇక్కడ సహదేవ్ వర్మగా ఎందుకున్నాడు? అతని భార్య రచన (కావ్య థాపర్)కి ఏమైంది? అన్నదే కథ. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తీసిన ఈ 'ఈగల్' కూడా కెజిఎఫ్ కోవలోకి వస్తుంది. సినిమా అనుపమ పరమేశ్వరన్ కథ చెప్పడంతో మొదలవుతుంది. అక్కడ నుండి ఆమె పరిశోధనకు మదనపల్లె వస్తుంది, ఇక అక్కడనుండి రవితేజ పాత్ర కోసం బిల్డప్ మొదలవుతుంది. కథ ఏమీ లేకుండా వూరికే అందరూ రవితేజ పాత్ర కోసం బిల్డప్ ఇచ్చుకుంటూ వెళతారు. సినిమా మొదలైన 45 నిముషాల వరకు రవి తేజ పాత్ర అసలు తెరమీదకి రాదు. టూకీగా చెప్పాలంటే మారణాయుధాలని దొంగ రవాణా చేసి యూరప్ దేశాల్లో ఈగల్ గా పేరొంది తుపాకీ అద్భుతంగా పేల్చగల వ్యక్తి.. అదే మారణాయుధాలని ఎక్కడ దొంగ రవాణా అవుతున్నా పట్టుకొని తనదగ్గర ఉంచుకుంటాడు, ఎందుకు? దాని వెనకాల వుండే నేపథ్యం ఏమిటి అనేది కథ. వినటానికి చాలా బాగుంది, ఇది బాగా చెప్పొచ్చు కూడా. కానీ దర్శకుడు ఈ కథనే చిలవలు పలవలుగా చేసి, అటు ఇటు తిప్పి, ఎంతసేపూ ఒక్కో సన్నివేశం మీదే దృష్టి పెట్టాడు కానీ, కథ, కథనం మీద సరిగ్గా దృష్టి పెట్టలేదు. రెండో సగంలో రవితేజ, కావ్య థాపర్ మధ్య నడిచే సన్నివేశాలు కథానాయకుడికి తుపాకీ పేల్చడంలో ఎంత ప్రవేశం వుందో చెప్పటం కోసం అన్నట్టుగా తుపాకీతో సమాధానాలు చెప్పించాడు. అలాగే సహదేవ్ వర్మ వుండే ఇంటి దగ్గర ఏమి జరిగింది అనేది చిన్న పిల్లాడితో ఫ్లాష్ బ్యాక్ చెప్పించాడు, అతను గ్రనేడ్స్, గన్స్, పోలీసులు, మిలిటరీ వీటన్నిటి గురించి చెప్పేస్తూ ఉంటాడు. ఇలాంటివి విచిత్రాలు చాలా వున్నాయి సినిమాలో. రా చీఫ్ మధుబాల, డిఫెన్స్ మినిస్టర్, మిగతా ఇంటిలిజెన్స్ సభ్యులు అందరూ ఢిల్లీలో ఒక గదిలో మదనపల్లిలో జరిగే విధ్వంసాన్ని సీసీ కెమెరాల్లో చూస్తూ ఉలిక్కిపడుతూ వుంటారు. అలాగే కొన్ని కొన్ని సన్నివేశాలు మరీ నవ్వు తెప్పిస్తాయి. అనుపమ మదనపల్లిలో ఉంటుంది, ఏదో తెలుసుకోవాలంటే అజయ్ (నవదీప్)ని అడగాలి అంటారు, వెంటనే పోలాండ్ రాజధాని వార్సాలో నవదీప్ తో మాట్లాడుతూ కనిపిస్తుంది. దర్శకుడు కథని వెనక్కి, ప్రస్తుతానికి.. మళ్ళీ వెనక్కి ఇలా సరిగ్గా చెప్పలేకపోయాడు అనిపిస్తుంది. కథను నేరుగా వెండితెర పైన అర్థం అయేటట్టు చూపిస్తే బాగుందేమో అనిపిస్తుంది.దర్శకుడు సరైన విధంగా చూపించడంలో పూర్తిగా విఫలం అయ్యాడు అనిపిస్తుంది.



## 'పివి' కి ఇవే మా అక్షర నివాళులు

అందరికీ అయిన వాడు
మన తెలంగాణ మహనీయుడు వివిధ భాషలను నేర్చుకున్న విజ్ఞులు
సాహితీసౌరభాలనువెదజల్లినవారు
లోపలిమనిషిని ఆవిష్కరించినవారు
ప్రధాని పీఠం అధిరోహించిన తెలుగువారు.
అనన్య చాతుర్యంతో మైనార్టీ ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించినారు
సమస్యల సుడిగుండానికి ఎదురీదుతూ
ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ
దేశ కీర్తిని దశదిశల చాటిన మేరునగ ధీరుడు
జాతి జనులకు చిరస్మరణీయుడు.
దేశాభివృద్ధిలో పీవీ పాత్రను
ధీశక్తిని దక్షతను ధైర్యాన్ని మరువకుండా
భారతరత్నగా గుర్తించిన ప్రభుత్వాన్ని అభినందిస్తూ
పాములపర్తి వెంకటనరసింహారావు గారికి
మా అక్షర నివాళులు

చెరుకు మహేశ్వర శర్మ ఫిబ్రవరి 09 (ప్రజామంటలు)
రాయికల్, జిల్లా జగిత్యాల

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com